


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :134 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 18 జనవరి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :134 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 18 JANUARY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ


- విశాఖ ఉక్కుకు మోదీ ప్రాణం పోశారు..
- విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీపై కేంద్రం నుంచి అధికారిక ప్రకటన విడుదల
- ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం
- విశాఖ ఉక్కు పరిశ్రమకు భారీ ప్యాకేజీ ఇవ్వాలని నిర్ణయం
- అధికారిక ప్రకటన విడుదల చేసిన కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్
- కేంద్రం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు భారీ ఉద్దీపన ప్యాకేజి ఇవ్వాలని నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం తెలిసిందే. ఈ క్రమంలో, కేంద్రం ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీపై నేడు అధికారికంగా ప్రకటన చేసింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దీనికి సంబంధించిన ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్యాకేజీకి కేంద్ర క్యాబినెట్ బేషరతుగా ఆమోదం తెలిపినట్టు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని మోదీకి, కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడువిశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం పట్ల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్యాకేజీ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ప్రకటించిన ప్యాకేజీలో... డైరెక్ట్ ఈక్విటీ కింద కింద రూ.10,300 కోట్లు, షేర్ క్యాపిటల్ కింద రూ.1,140 కోట్లు కేటాయించారని వివరించారు. ఉక్కు పరిశ్రమ నష్టాలను అధిగమించేందుకు ఈ ప్యాకేజీ ఎంతో ఉపయోగపడుతుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమ పూర్తి స్థాయి ఉత్పాదకతతో లాభాల బాటలో పయనించేందుకు ఈ ప్యాకేజీ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ అభివృద్ధి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలపట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ ప్యాకేజీ ఓ నిదర్శనమని రామ్మోహన్ వివరించారు.

## విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది

- విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రం కరుణ
- రూ.11.440 కోట్లతో భారీ ప్యాకేజి ప్రకటన
- ప్రధాని మోదీకి, కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతున్న కూటమి నేతలు
- ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామన్న మోదీ



పెన్ పవర్ డెస్క్:విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ అంటూ జరుగుతున్న ప్రచారానికి తెర దించుతూ కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లతో భారీ ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో కూటమి నేతలు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

వివరాలు 2లో..

## క్రెడిట్ మొత్తం ప్రధాని మోదీకి దక్కుతుంది

- వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
- మోదీ, నిర్మల, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- ఎన్నికల హామీని చంద్రబాబు నిలుపుకున్నారని వ్యాఖ్య



వివరాలు 2లో..

## రాష్ట్ర ప్రజలకు ఇక అన్నీ మంచి రోజులే

- విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ
- అధికారికంగా ప్రకటించిన కేంద్రం
- ఇది చారిత్రాత్మక నిర్ణయం అంటూ చంద్రబాబు హర్షం
- మోదీకి కృతజ్ఞతలు తెలిపిన వైనం



వివరాలు 2లో..

## సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు



- గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సునీల్ కుమార్
- సునీల్ కుమార్ పై అనేక ఆరోపణలు
- ఇద్దరు అధికారులతో విచారణ అథారిటీ ఏర్పాటు చేసిన కూటమి సర్కారు

పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సునీల్ కుమార్ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి. తాజాగా, సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సునీల్ కుమార్ పై ఉన్న ఆరోపణల విచారణ కోసం ప్రత్యేకంగా విచారణ అథారిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అథారిటీలో ఇద్దరు విచారణ అధికారులను నియమించారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా,

వివరాలు 2లో..

## ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష

- అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాకు శిక్ష
- బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష
- ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ ప్రధాని ఖాన్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష, బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్ కు 10 లక్షలు, బుష్రాకు 5 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించింది.

వివరాలు 2లో..

## అమిత్ షా, చంద్రబాబు సమావేశంలో కీలక అంశాలు చర్చకు వస్తాయి

- ఏపీకి వస్తున్న అమిత్ షా
- సాయంత్రం చంద్రబాబు ఇంటికి వెళ్లనున్న కేంద్ర హోం మంత్రి
- ఇద్దరి మధ్య రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉందన్న పురందేశ్వరి



పెన్ పవర్ డెస్క్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏపీ పర్యటనకు రాబోతున్నారు. సాయంత్రం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి ఆయన వెళతారు. వీరిద్దరూ పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అనంతరం చంద్రబాబు నివసంలోనే అమిత్ షా భోజనం చేస్తారు. రేపు రాత్రికి విజయవాడ నొవోటెల్ హోటల్ లో ఆయన బస చేస్తారు. ఎల్లుండి

వివరాలు 2లో..

## ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్
- మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు



వివరాలు 2లో..

## కొత్త ఏడాదిలో కేంద్రం నుంచి అన్నీ మంచి వార్తలే వస్తున్నాయి



- విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం రూ.11,500 కోట్లతో ప్యాకేజీ ప్రకటన
- గంటా శ్రీనివాసరావు నివాసం వద్ద సంబరాలు
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడంలో విజయం సాధించామన్న గంటా

పెన్ పవర్ డెస్క్:విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం రూ.11,500 కోట్ల భారీ ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, విశాఖపట్నంలో టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం

వివరాలు 2లో..

## మోహన్ బాబు ఫ్యామిలీ గొడవ... చంద్రగిరిలో రెండు కేసులు నమోదు!

- మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత
- మోహన్ బాబు పీఏ ఫిర్యాదుతో మనోజ్, మౌనికలపై కేసు
- మనోజ్ ఫిర్యాదుతో మోహన్ బాబు పీఏతో పాటు 8 మందిపై కేసు

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ వివాదం హైదరాబాద్ నుంచి ఏపీకి షిఫ్ట్ అయింది. రెండు రోజుల క్రితం తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద ఉద్రిక్తత నెలకొన్న సంగతి తెలిసిందే. యూనివర్శిటీలోకి తనను అనుమతించకపోవడంతో మంచు మనోజ్ రచ్చ చేశారు. ఈ క్రమంలో మోహన్ బాబు, మనోజ్ బౌన్సర్లు కొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాలపై చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. మోహన్ బాబు పీఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదుతో మంచు మనోజ్, మౌనికతో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది! మరోవైపు తనపై, తన భార్యపై దాడికి దిగారంటూ మనోజ్ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మోహన్ బాబు పీఏతో పాటు 8 మంది మోహన్ బాబు యూనివర్శిటీ సిబ్బందిపై కేసు నమోదయింది!.



వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే బండారం బయటపడుతుంది

- తెలంగాణలో హామీలు, మోసాలపై ప్రజలకు వివరిస్తామన్న అర్వింద్
- ఢిల్లీలో కేజ్రీవాల్ భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- తెలంగాణ నేతలను ఢిల్లీకి తీసుకువచ్చి అక్రమాలు చేశారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరికీ లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే వారి బండారం బయటపడుతుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... వారిద్దరికీ లైడిటెక్టర్ పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటుకు నోటు కేసు సమయంలో నోట్ల కట్టలు తీసుకువెళ్లమని రేవంత్ రెడ్డికి, ఈ-రేసింగ్ కేసులో ఫెమా నిబంధనలు ఉల్లంఘించాలని కేటీఆర్‌కు ఎవరు చెప్పారో తెలియాలన్నారు.తెలంగాణలో హామీలు, మోసాలపై ప్రజలకు తాము వివరిస్తామన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా భారీ అవినీతికి పాల్పడ్డారని అర్వింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ

వివరాలు 2లో..



## వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పలు పథకాలకు శ్రీకారం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం
- సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ
- వివిధ పథకాల అమలుకు సిద్ధం కావాలన్న చంద్రబాబు
- పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్దేశం




పెన్ పవర్ డెస్క్:వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పలు పథకాలకు శ్రీకారం చుడుతున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇవాళ చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశ ముగిసిన అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాల అమలుకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పీఎం కిసాన్ నిధులు జమ చేసిన వెంటనే, రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయాలని తెలిపారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అమెరికాను వణికిస్తున్న చలిగాలలు, కార్చిచ్చు

అమెరికాలోని లాస్ ఎంజెల్స్ లో చెలరేగిన కార్చిచ్చు క్రమంగా తీవ్రమవుతుండా...అక్కడి అత్యయిక పరిస్థితి ప్రకటించాల్సి వచ్చింది. ఇప్పటికే.. వేల ఎకరాలకు అలుముకున్న మంటలు రానురాను మరింత బలంగా మారి.. దట్టమైన అటవినీ కాల్చేస్తున్నాయి. ఇప్పటి వరకు అగ్ని కీలల కారణంగా.. లాస్ ఎంజెల్స్, కాలిఫోర్నియా నగరాల్లో ఏకంగా 10 మంది చనిపోగా, 1 లక్షా 30 వేల మందిని బలవంతంగా అక్కడి నుంచి తరలించాల్సి వచ్చింది. ఈ అగ్నిప్రమాదంలో.. బాలివుడ్ కి చెందిన ఎంతో మంది నటీనటుల ఇళ్లు దగ్ధమవుతున్నాయి. వాటిలో.. పారిస్ హిల్టన్, ఆడమ్ బ్రోడే, బిల్లే క్రిస్టల్ సహా మిగతా వారి ఇళ్లు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. ఇప్పటికే.. హాలివుడ్ స్టూడియోస్ ఉన్న కొండ అగ్నిప్రమాదంలో చిక్కుకోగా.. ఆస్కార్ అవార్డుల ప్రకటనను అగ్నిప్రమాద తీవ్రత దృష్ట్యా రెండు రోజుల పాటు వాయిదా వేశారు.అమెరికాలోని విస్తారమైన అడవుల్లో నిత్యం అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కానీ.. ప్రస్తుతం అక్కడ చలి కాలం నడుస్తుంది. ఓ వైపు అతి శీతల గాలులు అమెరికాను గడగడ వణిస్తున్నాయి. ఈ తరుణంలో.. అగ్ని ప్రమాదం జరగడానికి కారణాలేంటా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా.. అమెరికా చరిత్రలోనే పూర్తి చలికాలంలో ఇలాంటి అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం.. వింతగా ఉంది అంటున్నారు అక్కడి ప్రజలు. అయితే.. దట్టమైన అడవిలో నుంచి వేసిన పవర్ కేబుళ్లు ఈ ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. కానీ.. ఆ విషయాన్ని పూర్తిగా నిర్ధరించేందుకు వీలు లేదంటున్నారు. స్పష్టమైన కారణాలు తెలియాలంటే.. ఇంకా సమయం పడుతుందని అంటున్నారు. 2022, 2023లోని శీతాకాలాల్లో లాస్ ఏంజిల్స్ ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో పూర్తిగా తడి వాతావరణం ఉంది. కానీ.. ఈ శీతాకాలంలో దక్షిణ కాలిఫోర్నియాలో అనూహ్యంగా పొడి వాతావరణం ఏర్పడింది. దాంతో భారీగా వృక్ష సంపద అంతా ఎండిపోయింది. ప్రస్తుతం.. అగ్ని ప్రమాదం వేగంగా వ్యాప్తి చెందుతున్న మార్గం.. ఇలా పొడిగా మారిన మార్గమే.నాసా ప్రకారం అక్టోబర్ నుంచి దక్షిణ కాలిఫోర్నియాలో చాలా తక్కువ వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. దాంతో ఈ ప్రాంతంలో రికార్డు స్థాయిలో శీతాకాలమైనా పొడి వాతావరణం ఏర్పడినట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లాస్ ఏంజిల్స్ విమానాశ్రయంలో అక్టోబర్ 1 నుంచి 0.03 అంగుళాల (0.08 సెంటీమీటర్లు) వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో.. భూమి తడి వాతావరణాన్ని కోల్పోయిందని, అడవులు సైతం బాగా పొడిగా మారిపోయాయని అంటున్నారు.లాస్ ఏంజెలెస్ లోని ఈశాన్య ప్రాంతంలోని పర్వతాల దగ్గర తొలుత ఈ మంటలు మొదలు కాగా.. క్రమంగా బలమైన గాలులతో మిగతా ప్రాంతాలకు వ్యాప్తిస్తున్నాయని అంటున్నారు. దాంతో పాటూ పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతంలో మరో అగ్గి రాజుకుంది. ఇది తీరం వెంట ఉన్న సెలబ్రిటీల నివాస ప్రాంతం మొత్తాన్ని కమ్మేసింది. ఇప్పటివరకు రెండువేల ఇళ్ళు అగ్నికి ఆహుతి కాగా.. దాదాపు రూ. 5 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందని ఓ అంచనా.ఈ సీజన్‌లో కాలిఫోర్నియాలో శాంటా అనా గాలులు సాధారణంగా ఉంటాయి. కానీ ఈ సంవత్సరం అవి అసాధారణంగా చాలా బలంగా ఉన్నాయంటున్నారు వాతావరణ శాస్త్రవేత్తలు. ఈ కారణంగానే.. పొడి వాతావరణంలో రాజుకున్న కార్చిచ్చు.. బలమైన గాలులు తోడవడంతో మరింత పెద్దవిగా మారిపోయి, వేగంగా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయని అంటున్నారు. అక్టోబర్-జనవరి మధ్య గ్రేట్ బేసిన్ ఎడారులలో అధిక పీడనం ఏర్పడుతుంది. ఈ అధిక పీడనం సవ్యదిశలో తిరుగుతూ.. గాలిని పడమర వైపునకు, తీరం వైపునకు తీసుకొస్తుంది. ఈ గాలులు.. సియెర్రా నెవాడా, శాంటా అనా పర్వతాల మీదుగా వీస్తుందంటున్న శాస్త్రవేత్తలు.. అక్కడే ఇవి తేమను కోల్పోయి, వేడెక్కుతాయని అంటున్నారు. పైగా.. పర్వతాల మధ్య నుంచి ప్రవహించడంతో చాలా వేగంగా వీస్తాయని అంటున్నారు. ఇప్పుడు ఈ గాలుల వల్లే.. దక్షిణ కాలిఫోర్నియా మీదుగా వీచే సమయానికి.. గాలి వేగంగా, పొడిగా, వెచ్చగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే.. ఈ గాలులు అగ్ని కీలల్ని మరింత ఉద్ధృతంగా వీచేలా చేస్తున్నాయని అంటున్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇవి మనిషిపై నేరుగా, పరోక్షంగా అనేక ప్రభావాల్ని కలిగిస్తున్నాయి. కాలిఫోర్నియాలో కొన్నేళ్లుగా.. అడవుల్లో మంటలు భారీగా చోటుచేసుకుంటున్నాయి. ప్రతీసారి.. వేల ఎకరాల్లోని వృక్ష సంపద అగ్నికి ఆహుతి అవుతోంది. నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్ -2021 ప్రకారం.. గత రెండు దశాబ్దాల్లో సగటు అగ్ని ప్రమాదాల నిష్పత్తి పెరిగింది అంటున్నారు. వీటన్నింటికీ.. కారణం అంతర్జాతీయంగా పెరిగిన ఉష్ణోగ్రతలే అంటున్నారుఓవైపు అగ్ని కీలలు.. అమెరికాలోని సగం ప్రాంతాన్ని చుట్టుముట్టి ఇబ్బంది పెడుతుంటే.. మరోవైపు భారీగా కురుస్తున్న మంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాల్లో -18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరంగా మారింది. అమెరికా అధికారుల లెక్కల ప్రకారం.. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాలు మంచు తుఫానులో కూరుకుపోయినట్లు తెలుస్తోంది.ఆయా ప్రాంతాల్లోని ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా? 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం పడిందని అంటున్నారు. ప్రస్తుతానికి..యూఎస్ లోని ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు అక్కడి అధికారులు.ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను తీవ్రంగా వణికిస్తోంది. ఈ రాష్ట్రాల్లో అత్యల్పంగా 0 నుంచి ?15 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు అమెరికా వాతావరణ శాఖ వెల్లడిస్తోంది. ఈ మొత్తంలో.. అమెరికాలోని చాలా ప్రాంతాలు స్తంభించిపోగా.. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు మూతపడ్డాయి. విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు చెబుతున్నారు.

# రాష్ట్ర ప్రజలకు ఇక అన్నీ మంచి రోజులే

వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు రూ.11,440 కోట్ల ఉద్దీపన ప్యాకేజీ ఇస్తున్నట్టు కేంద్రం నేడు అధికారిక ప్రకటన చేయడంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇకపై అన్నీ మంచి రోజులేనని చంద్రబాబు ఆనందం వెలిబుచ్చారు. ఉక్కు పరిశ్రమకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. ఏపీ ప్రజలు గర్వించదగిన విషయం అని వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పట్ల సానుకూలంగా స్పందించి ప్యాకేజీ ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని... కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు

అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదని, ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉన్న అంశం అని తెలిపారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని స్పష్టం చేశారు.

# ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

అడియాలా జైల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయమూర్తి తుది తీర్పును చదివి వినిపించారు.అల్ ఖాదిర్ ట్రస్టు కేసు వివరాల్లోకి వెళితే... లండన్ లో ఉంటున్న పాకిస్థాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ ప్రభుత్వం పాకిస్థాన్ కు పంపగా... ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్ మాల్ చేశారనేది వారిపై ఉన్న ఆరోపణ. ఆ సొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా... సుప్రీంకోర్టు అంతకు ముందు రియాజ్ హుసేన్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టడించారనేది వీరిపై ఉన్న అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి 57 ఎకరాలను రియాజ్ హుస్సేన్ ఇచ్చినట్టు చెపుతున్నారు. ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు ఉన్నాయి. 2023 ఆగస్ట్ నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు.

### విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి

# ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది

- మొదటి పేజీ తరువాయి

తెలుపుతున్నారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి ఏపీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. నిన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడిని మద్దతుగా అందించాలని నిర్ణయించామని మోదీ వెల్లడించారు. ఆత్మ నిర్భర భారత్ ను సాధించడంలో ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ చర్య చేపట్టామని వివరించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

### అమిత్ షా, చంద్రబాబు సమావేశంలో

# కీలక అంశాలు చర్చకు వస్తాయి

- మొదటి పేజీ తరువాయి

గన్నవరం నియోజకవర్గం కొండపావులూరులో జరిగే ఎన్డీఆర్ఎఫ్ 20వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. చంద్రబాబుతో అమిత్ షా భేటీపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి స్పందించారు. ఇద్దరి మధ్య ముఖ్యమైన అంశాలు చర్చకు వస్తాయని తెలిపారు. రాజకీయ అంశాలు సైతం చర్చకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వాజ్ పేయి హయాంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు నిధులు విడుదల చేశామని... ఇప్పుడు కూడా విడుదల చేశామని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తామే

అడిగామని తెలిపారు. వైజాగ్ స్టీల్ కు కచ్చితంగా కేప్టివ్ మైన్స్ కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కూడా కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటం వల్లే ఇదంతా సాధ్యమవుతోందని అన్నారు.

# క్రెడిట్ మొత్తం ప్రధాని మోదీకి దక్కుతుంది

**పెన్ పవర్ డెస్క్:**వైజీగ్ స్టీల్ ప్లాంట్ పునర్వైభవం కోసం రూ. 11,440 కోట్ల స్పెషల్ ప్యాకేజీని ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూతపడే స్థాయికి చేరుకున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని చెప్పారు. ప్లాంట్ కు పునర్వైభవం తెచ్చేందుకు సహకరించిన మోదీకి మొత్తం క్రెడిట్ దక్కుతుందని అన్నారు. ఈ ప్లాంట్ వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రలో కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని చెప్పారు. ఉక్కు రెక్కల ఆయుధాలతో ఏపీ సరికొత్త శిఖరాలకు ఎదుగుతుందని, లక్షల మంది జీవితాలను మార్చుతుందని అన్నారు.

# దావోస్ కు లోకేష్ తో పాటు 30 మంది ప్రతినిధులు

ఏపీ యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్ నారా లోకేష్ జనవరి 20నుంచి 24వరకు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. అయిదురోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50మందికి పైగా అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికరంగ పెద్దలతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భేటీ కానున్నారు. ఏపీ పెవిలియన్ లో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన 30మంది పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై ఏపీలో పెట్టుబడులపై చర్చలు జరుపుతారు.వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా విద్యారంగంలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులపై విద్యారంగ గవర్నర్ల సమావేశం లో నారా లోకేష్ పాల్గొంటారు. ఇంటిలిజెన్స్ పరిశ్రమల కోసం మెరుగైన పర్యావరణ వ్యవస్థ నిర్మాణం, అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం జెండర్ పారిటీ స్ప్రింట్ ఛాంపియన్స్ అంశాలపై ప్రముఖులతో నిర్వహించే సమావేశాలకు ఆయన హాజరవుతారు. నెక్ట్స్ జెన్ ఎఐ, డాటా ఫ్యాక్టరీ, ఎఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాలపై ఎన్ విడియా ప్రతినిధులు, ఎఐ ఫర్ గుడ్ గవర్నెన్స్ పై గూగుల్ సంస్థ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాల్లో లోకేష్ పాల్గొంటారు.గ్లోబల్ ఎకనామీ స్థితిగతులు - లేబర్ మార్కెట్ పై ఎఐ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రభావంఅనే అంశంపై వైట్ షీల్డ్ తో, భవిష్యత్తుపై వాతావరణ ఉద్యమ ప్రభావంపై అంశంపై స్వనీతి ఇనిషియేటివ్ ప్రతినిధులతో, వార్షిక లీడర్ ఫోరమ్ పునరుద్ధరణపై నిర్వహించే సమావేశాలకు మంత్రి లోకేష్ హాజరు కానున్నారు. 5 రోజుల సదస్సులో నారా లోకేష్ 30 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలు, మెరుగైన పర్యావరణ వ్యవస్థ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల గురించి వారికి వివరిస్తారు.సిఎన్ బిసి ? టివి 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు నారా లోకేష్ హాజరవుతారు. భారత్ ? డెన్మార్క్ మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ను బలోపేతం చేయడంపై నిర్వహించే సదస్సుతోపాటు కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించే కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరవుతారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్తున్న మంత్రి లోకేష్ వైపు పారిశ్రామికవర్గాలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయని అధికారులు చెబుతున్నారు

### ఈ నెల 31 నుంచి పార్లమెంటు

# బడ్జెట్ సమావేశాలు

**పెన్ పవర్ డెస్క్:**ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి నిర్వహించనున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఇక, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.

# సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై విచారణకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

- మొదటి పేజీ తరువాయి

విజిలెన్స్ డీజీ హరీశ్ కుమార్ గుప్తా ఈ అథారిటీలో విచారణ అధికారులుగా వ్యవహరిస్తారు. సునీల్ కుమార్ పై విచారణ పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో పలు పథకాలకు శ్రీకారం

- మొదటి పేజీ తరువాయిపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం పేదలకు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణం వెంటనే ప్రారంభించి, నిర్దేశిత సమయం లోపు పూర్తి చేయాలని అన్నారు. ఇక, రాజధాని అమరావతి పనులు కూడా వెంటనే ప్రారంభం అవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే బండారం బయటపడుతుంది

- మొదటి పేజీ తరువాయి

నేతలను ఢిల్లీకి తీసుకువచ్చి మరీ అక్రమాలు చేశారన్నారు.కాగా, నిన్న ఈడీ విచారణ అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... తాను లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని, రేవంత్ రెడ్డి కూడా సిద్ధమా? అని సవాల్ చేశారు. ఈ వ్యాఖ్యలపై ధర్మపురి అర్వింద్ స్పందించారు.

# కొత్త ఏడాదిలో కేంద్రం నుంచి అన్నీ మంచి వార్తలే వస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

వద్ద టీడీపీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ... కొత్త ఏడాదిలో కేంద్రం నుంచి అన్నీ మంచి వార్తలే వస్తున్నాయని వెల్లడించారు. నగరాభివృద్ధికి రూ.2 లక్షల కోట్ల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని, ఇప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం రూ.11,500 కోట్లు కేటాయిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడంలో విజయం సాధించామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వద్దంటూ గతంలో రాజీనామా కూడా చేశానని గంటా శ్రీనివాసరావు గుర్తు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనతో రాష్ట్రం తీవ్రంగా అప్పులపాలైందని, చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళుతోందని వ్యాఖ్యానించారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు స్పెషల్ ప్యాకేజీ

ఏపీ సీఎం చంద్రబాబు చెప్పినట్లుగానే చేశారు. కేంద్రాన్ని ఆ విషయంలో ఒప్పించారు. పీఎం మోడీ పర్యటన తర్వాత ఏ మాటకోసం కూటమి ప్రభుత్వం వెయిటింగ్లో ఉందో ఆ చల్లని కబురు చెప్పకనే చెప్పింది కేంద్రం. ఏకంగా రూ. 11500 కోట్ల రూపాయలు అందించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. దీనితో ఏపీ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పవచ్చు. ఇంతకు ఏ విషయంలో ఆ నిధులు విడుదలయ్యాయో తెలుసా.. అదేనండీ అసలు ఉంటుందా.. ఉండదా అనుకుంటూ కాలం వెళ్లదీస్తున్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం స్పెషల్ ప్యాకేజీ ప్రకటించింది.ఇటీవల పీఎం మోడీ విశాఖలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సంధర్భంగా రూ. 2 లక్షల కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడంతో పాటు, పలు పనులను ప్రారంభించారు. అయితే ఇక్కడే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఒక ప్రధాన సమస్యను మోడీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని కోరారు. అప్పుడు పూర్తి విషయం తెలుసుకున్న మోడీజీ, పర్యటన విజయవంతం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు.పీఎం పర్యటన ముగిసింది. ఇంకా ఏ ప్రకటన రాలేదని ప్రభుత్వం ఎదురుచూపుల్లో ఉంది. ఆ ఎదురుచూపులు ఫలించాయి. కేంద్రం వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి కీలక నిర్ణయం తీసుకుంది. స్టీల్ ప్లాంట్ ఆపరేషనల్ పేమెంట్స్ కోసం రూ.11500 కోట్ల ప్యాకేజీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కబురుతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల కష్టాలకు శుభం కార్డు పడినట్లే. అసలే 4 నెలలుగా జీతాలు లేవట. అంతేకాదు పింఛన్స్ కూడ అందడం లేదట కార్మికులకుఇదే విషయాన్ని ప్రభుత్వం పూర్తి స్థాయిలో వివరించగా, పీఎం మోడీ వరాల జల్లు కురిపించారు. ఈ స్టీల్ ప్లాంట్ కు 7.5 మిలియన్ టన్నుల సామర్థ్యముంది. దీనినే నమ్ముకొని ఎందరో కార్మికులు జీవన మనుగడ సాగిస్తున్నారు. అయితే గత కొంత కాలంగా ప్లాంట్ నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఓ వైపు అభద్రతా భావంతో కార్మికులు ముందుకు సాగుతున్నా, కేంద్రం అందించే సాయం కోసం ఎదురుచూపుల్లో ఉన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# విశాఖలో గవర్నర్ కు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 17.** :త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి విశాఖ విచ్చేసిన సందర్భంగా శుక్రవారం ఆయనకు విశాఖ విమా నాశ్రయంలో శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి రాజు,ఏపీ బీజేపీ ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు నాగేంద్ర, సుబ్బారెడ్డి, ప్రసాద్ రావు, పృధ్వీరాజ్, నరేంద్ర ప్రకాష్, మరియు పలువురు బీజేపీ శ్రేణులు గవర్నర్కు స్వాగతం పలికారు.



# గణతంత్ర దినోత్సవంనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జనవరి 17** :జనవరి 26న పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం గా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాల ని అధికారులందరూ సమన్వయంతో వ్యవహ రించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశో క్ పేర్కొన్నారు. వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించే నిమిత్తం పోలీస్, రెవెన్యూ, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ మీటిం గు హాలులో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో పలు అంశాలపై ఆయన దిశాని ర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ శకటాలను తీర్చిదిద్దాలని, స్టాళ్లు ఏర్పాటు చే యాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియపరిచేలా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయా లని చెప్పారు. మైదానం సిద్ధం చేయాలని, అక్క డ అలంకరణ ఏర్పాట్లు చేయాలని, వీ.ఐ.పీ, వీ.వీ.ఐ.పీ.లు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు, సాధారణ పౌరులు వేడుకలను వీక్షిం చేందుకు అనువుగా గ్యాలరీలను ఏర్పాటు చే యాలని జేసీ సూచించారు. ప్రభుత్వ శాఖల ప రిధిలో చేపట్టిన పనులు, అమలు చేసిన పథ కాలు, ఇతర ప్రగతి అంశాలను పేర్కొంటూ నివే దికలను సంబంధిత అధికారులకు సమర్పించా లని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. బహుమతుల అందజేత, సాంస్కృతిక కార్యక్ర మాల ప్రదర్శన, గీతాలపన, ప్రగతి నివేదిక ఇత ర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అధికారులంతా సమన్వయంతో వ్యవ హరించా లని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగా ఎవరెవరు ఏయే బాధ్య తలు నిర్వర్తించాలో స్పష్టంగా తెలుపుతూ జేసీ దిశానిర్దేశం చేశారు.

జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, పోలీస్, రెవెన్యూ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ విజయవంతం గా నిర్వహించాలి

**నేటి నుంచి జిల్లాలో జరగబోయే కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం,జనవరి 17** :దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్ర దేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వ హించాలని, దానికి తగిన కార్యాచరణ రూపొం దించుకొని ముందుకు సాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశిం చారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం అంకితం కావాలని సూచించారు. జిల్లాలోని వివిధ విభా గాల జిల్లాస్థాయి అధికారులు, జోనల్ కమిషన ర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఇతర అధికారు లతో శు క్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వర్చ్యువల్ గా సమీక్షా సమావేశం నిర్వహించారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని విజయంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ద చూపాలని, ప్రతి విషయంలోనూ సమన్వయం తో వ్యవహరించాలని సూచించారు. జనవరి నుంచి డిసెంబర్ వరకు 12 నెలల పాటు నిర్వ హించే కార్యక్రమానికి సంబంధించి నెలకొక థీమ్ తో ముందుకు సాగాలని హితవు పలికారు.

జనవరి మాసంలో మూడో శనివారం అయిన 18వ తేదీ నుంచి న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ తో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశు భ్రతా చర్యలు చేపట్టాలని, గార్బేజ్ క్లీనింగ్, టా యిలెట్స్ క్లీనింగ్ చేయాలని పేర్కొన్నారు. సదరు అంశాలను సోషల్ మీడియా అకౌంట్ ద్వారా పో




స్ట్ చేయాలని కలెక్టర్ తెలిపారు.పబ్లిక్ టాయిలె ట్స్, బస్ స్టాప్స్ పరిశుభ్రం చేయాలన్నారు. స్వ చ్ఛ విశాఖ గతంలో కంటే వార్డు, పంచాయతీ లు పరిశుభ్రంగా ఉన్నాయనే భావన ప్రజలలో కలిగించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం కార్యాలయా ల నుంచే మొదలు కావాలని అధికారులనుఆదే శించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో, పి.హెచ్.సి. లలో పరిశుభ్రత కార్యక్రమాలను పక్కాగా చేప ట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలో రేపు సెలవు ఉన్నందున,వచ్చే శని వారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంబం ధిత అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ ద్వారా వాటర్ ట్యాంక్ క్లీనింగ్ తో పాటు డ్రైన్స్ క్లీనింగ్, డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వ హించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నా రు. ప్రతి కార్యాలయంలో జిల్లా నోడల్ అధికా రిని ఏర్పాటు చేసి క్లీనింగ్ చేసిన ఫోటో క్యాప్చర్ చేయాలని వాటిని సోషల్ మీడియా అకౌంటు నందు పోస్ట్ చేయాలని చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కు మార్, డీఆర్వో బీహెచ్. భవానీ శంకర్, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.శివాజీ పార్కు వద్ద జిల్లా స్థాయి కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర స్థా యి కార్యక్రమం ప్రారంభం కానుండగా.జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక శివాజీ పార్కు లోపల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జరగనుంది. ఈ మేరకు జిల్లా అధికారులు అక్కడ ఏర్పాట్లు చేశారు.

# నా రాజీనామా నిర్ణయానికి సార్ధకత



## స్టీల్ ప్లాంట్ పరిశ్రమ కాదు.తెలుగువారి ఆత్మ గౌరవం

## పునరుజ్జీవ ప్యాకేజీ పై భీమిలి ఎమ్మెల్యే గంటాలి

**భీమిలి,పెన్ పవర్,జనవరి 17** :స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవానికి కేంద్రం రూ.11,50 0 కోట్ల ప్యాకేజీ ప్రకటించడంతో తన రాజీనామా నిర?యానికి సార్ధకత లభించిందని భీమిలి ఎ మ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి. పి.కాలనీలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మా ట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను తెలుగు వారె వరూ ఒక పరిశ్రమగా చూడరని, ఆంధ్రుల ఆత్మ గౌరవానికి అది ప్రతీకని పేర్కొన్నారు. విశాఖ నార్త్ నుంచి ప్రాతినిధ్యం వహించినప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా 2021 ఫిబ్రవరి 12 న స్పీకర్ ఫార్మెట్ లో తాను రాజీనామా చేశానని గుర్తు చేశారు.తన రాజీనామా అప్పట్లో కార్మిక లోకానికి నైతిక స్థైర్యా న్ని ఇచ్చిందన్నారు. 32 మంది ప్రాణ త్యాగంతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను కేంద్రం మద్దతు తో కాపాడుకుని శాశ్వతంగా లాభాల బాటలోకి తీసుకు వెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయ మన్నారు. పాతికేళ్ల క్రితం కేంద్రం ప్రైవేటీకరణ ఆలోచన చేసినప్పుడు దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు ఆధ్వర్యంలో 29 మంది లోకస భ, 14 మంది రాజ్యసభ టీ.డీ.పీ సభ్యుల బ ృం దాన్ని ప్రధాని వాజేపేయి దగ్గరకు పంపించి ఆ ప్రతిపాదన విరమించుకునేలా చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడే ఇప్పుడూ ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడి భారీ ప్యాకేజీని ప్రక టించేలా చేశారని ప్రశంసించారు. స్టీల్ ప్లాంట్ సహా దాని అనుబంధ సంస్థల ఏర్పాటు కారణం గా వేలాది మందికి ఉపాధి లభించి, విశాఖ ము ఖచిత్రమే మారిపోయిందన్నారు.స్టీల్ ప్లాంట్ కు దన్నుగా కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విజయనగరం జిల్లా గ రారే మాంగనీస్ గనుల లీజును విశాఖ స్టీల్ ప్లాంట్ కు మరో 10 ఏళ్లు పెంచామని చెప్పారు. 4,200 మంది కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాలను నిలబెట్టామని, రెండు బ్లాస్ట్ ఫర్నేస్ లను విని యోగంలోకి తీసుకు వచ్చామని తెలియజేశా రు. ప్రైవేటీకరణ ప్రతిపాదన రాగానే అప్రమత్త మై పోరాటాన్ని సాగించిన కార్మిక, ఉద్యోగ సం ఘాలకు గంటా అభినందనలు తెలిపారు. ఆం ధ్రుల హక్కుగా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడానికి అయిదేళ్ల కాలంలో జగన్మోహ న్ రెడ్డి చేసింది శూన్యమని ఆయన విమర్శించా రు. సొంత కేసుల కోసం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చేయగా, చంద్రబాబు అజెండాలో స్టీల్ ప్లాంట్ అంశం విధిగా ఉండేదని తెలిపారు.

పాలనను పోల్చి చూడండి రాష్ట్రానికి అనుకూ లంగా కొత్త ఏడాదిలో అన్నీ శుభవార్తలు వెలువ డుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తపరిచా రు. ఈనెల 8 న ఉమ్మడి విశాఖ జిల్లాలో రూ.2. 10 లక్షల కోట్ల అభివ ృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి విశాఖ అంటే ప్ర త్యేక అభిమానమన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ. 13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ ప్రతి నెల 1 వ తేదీన క్రమం తప్పకుండా పెన్షన్లు, ఉద్యోగులు జీతాలు ఇస్తున్నామన్నారు. ఎన్ని కల్లో హామీ ఇచ్చినట్టుగా మెగా డీఎస్సీతో 16,3 47 పోస్టులు భర్తీ చేస్తున్నామని, రూ.5 కే భోజ నం పెట్టే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలి పారు. దీపం -2 పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నా మని చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతు భరోసా పథకాలకు విధివిధానాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. రూ.7,200 కోట్లతో గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు వంటి అభివ ృద్ధి పనులను పెద్దఎత్తున చేపట్టామన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనను ఏడు నెలల కూటమి పరిపాలనతో పోల్చి చూడాలని రాష్ట్ర ప్రజానీకాన్ని కోరారు.

విశాఖను ఐటీ హబ్ చేయడమే లక్ష్యం, విశాఖ ను ఐటీ హబ్ గా నిలబెట్టడం కోసం ప్రపంచంలో టాప్ 10 ఐటీ కంపెనీలను ఇక్కడకు తీసుకురా వడానికి ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తు న్నారన్నారు. టీసీఎస్, గూగుల్ వంటి




దిగ్గజ ఐటీ సంస్థల ఏర్పాటుతో యువతకు ఉన్నత ఉద్యోగావకాశాలు వస్తాయని తెలియజేశారు. ఐటీలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ప్రభు త్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కేంద్రం విధివి ధానాలను ప్రకటించిన తర్వాతే పునరుజ్జీవ ప్యాకేజీ ఏ రకంగా ఉండబోతోందన్నది తెలుస్తుం దని చెప్పారు.అనంతరం కూటమి నాయకుల తో కలిసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. స్టీల్ ప్లాంట్ కు భారీ మొత్తాన్ని ప్యాకేజీగా ఇచ్చి న ప్రధాని నరేంద్ర మోదీకి, సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు విశాఖ ప్రజల తరపున గంటా శ్రీనివాసరా వు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయ కులు కె.రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, డి. ఎ.ఎన్.రాజు, కోరాడ రమణ, దామోదరరా వు, గంటా నూకరాజు, బి.ఆర్.బి.నాయుడు, తాట్రా జు అప్పారావు, మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.ం

# 25 వార్డులో పర్యటించిన జీ.వీ.ఎం.సీ కమిషనర్








**విశాఖ దక్షిణం, పెన్ పవర్,విశాఖపట్నం, జనవరి 17 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిష నర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ 3వ జోన్ 25వ వార్డు పరిధిలోని అపూర్వ ఆసుపత్రి, కనకమ్మ వారి వీధి, రాజేంద్రనగర్ తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ సారిపల్లి గోవిందతో కలిసి శుక్రవా రం పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానిక ప్రజలు, అపూర్వ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ఎఎన్ మూర్తి వార్డులోని పలు సమ స్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అపూర్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ప్రజల ఆహ్లాదం కొరకు పార్కు కింద అభివృద్ధి పరచా లని, పార్కు అభివృద్ధికి స్వచ్ఛందంగా సహక రిస్తామని స్థానిక ప్రజలు కమిషనర్ దృష్టికి తీసు కురాగా కమిషనర్ స్పందిస్తూ పార్కు స్థలము యొక్క పూర్తి వివరాల తో కూడిన నివేదికను అందించాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ను ఆదేశించారు. అపూర్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ ప్రదేశం లో వ్యర్థాలు అధికంగా ఉన్నాయ ని వాటిని తొలగించాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు. కనకమ్మ వారి వీధి వద్ద ఉన్న సులాభ్ కాంప్లెక్సు్ను పరి శీలించి రోజుకు ఎంతమంది ప్రజలు సులాభ్ కాంప్లెక్స్ ను వినియోగిస్తున్నారో నివేదిక ఇవ్వా లని, సులాభ్ కాంప్లెక్స్ కు అవసరమగు మేరకు మరమ్మత్తులు చేపట్టి మౌళిక వసతులను క ల్పించాలని అధికారులను ఆదేశించారు. అనం తరం రాజేంద్రనగర్ పరిధిలోని రెల్లి వీధి నుండి బుల్లయ్య కాలేజ్ ప్రధాన రహదారికి అనుసం ధానం చేయాలని కార్పొరేటర్ కోరగా రహదారి హెల్త్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నందున రోడ్డు విస్తరణకు వారికి లేఖను పంపాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించి నిత్యం ఎంతమంది పేదలు భోజనం చేస్తున్నారని ఆరా తీశారు. పక్కనే ప్రాంతీయ నేత్ర ఆసుపత్రి ఉన్నం దున దాదాపు రోజుకు 400 మంది ప్రజలు అ న్నా క్యాంటీన్ ను వినియోగించుకుంటున్నా రని, వృద్ధులు, వైద్యానికి వస్తున్న వారి కొరకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని కమిష నర్ ఆదేశించారు. అనంతరం వార్డులో పారిశు ధ్య పనులు సరిగా నిర్వహించటం లేదని శాని టరీ ఇన్ స్పెక్టర్ సన్యాసి నాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జీ.వీ.ఎం.సీ అసిస్టెంట్ సిటీ ప్లా నర్ మధుసూదన్ రావు, ఏఎంఓ హెచ్ బి.ప్రసా ద్ రావు,ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, కార్య నిర్వహక ఇంజనీర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, తది తరులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక నిధి

- విరాళాల సేకరణలో జిల్లా ప్రథమ స్థానం
- రాష్ట్ర గవర్నర్ నుంచి విశాఖపట్టణం జిల్లాకు ట్రోఫీ, సర్టిఫికేట్ అందజేత





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,విశాఖపట్టణం, జనవరి 17 :**సాయుధ దళాల పతాక దినోత్సవం - 2023 సందర్భాన్ని పురస్కరించుకొని పతాక నిధికి చేపట్టిన విరాళాల సేకరణలో విశాఖపట్టణం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునందుకొని పలు సంస్థలు, అధికారులు, సామాజిక కార్యక ర్తలు స్వచ్ఛందగా ముందుకు వచ్చి రూ.24..48 లక్షల విరాళం అందజేశారు. రాష్ట్రంలో ఇంత మొత్తం సేకరించిన జిల్లాల్లో విశాఖపట్టణం ప్రథ మ స్థానంలో నిలవగా రాష్ట్ర గవర్నర్ జిల్లాకు ఈ నెల 12వ తేదీన విజయవాడ వేదికగా ట్రోఫీ, ధృవీకరణ పత్రాన్ని బహుకరించారు. సంబంధి త ట్రోఫీని, పత్రాలను జిల్లా సైనిక సంక్షేమ అధి కారి జి. సత్యానందం తన కార్యాలయ సిబ్బంది తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ కు తన ఛాం బర్లో అందజేశారు. కార్యక్రమ విశేషాలను వెల్ల డించారు. ఈ పతాక నిధికి విరాళాలు అందిం చిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు, మాజీ సైనిక సంఘాల సభ్యులకు, జిల్లా పౌరుల కు, సామాజిక కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారిని, ఇతర సిబ్బందిని అభినం దించారు.

# రహదారి నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.



**అరకులోయ పెన్ పవర్ 17 :**అల్లూరి జిల్లా అరకులోయ మండలం బస్కి పంచాయితీ గిర్లిగూడ నుండి డుంబ్రిగూడ మండలం కితలంగి పంచాయతీ పరశీల వరకు తారు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని
పాడేరు ఐటిడిఏ గ్రీవెన్స్ లో శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు ,
దేవరపల్లి క్లస్టర్ పీసా కార్యదర్శి స్వాభి. పొత్తి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ,గిర్లిగూడ నుండి పరిశీల వరకు రోడ్డు సమస్యపై గ్రీవెన్స్ అధికారులకు వివరించడం జరిగిందని. ఈ రహదారిలో రోజు వందలాది మంది ప్రయాణం చేస్తున్నారని అలాగే ఆదివాసి గిరిజనులు పండించిన పంటలు మార్కెట్లో తీసుకురావాలంటే తీవ్ర సమస్యగా ఉందని అన్నారు. అత్యవసర నిమిత్తం వైద్యం పొందాలంటే అనేక నరకయాతన పడుతున్నమన్నారు .ఈ రోడ్డు నిర్మాణం జరిగితే అనంతగిరి, డుంబ్రిగూడ అరకులోయ మండల ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. తారు రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసామని వారు తెలిపారు. అధికారులు స్పందిస్తూ రోడ్డు నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించారని వారు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు.ఈ స్పందన కార్యక్రమంలో బి.రాము కిల్లో బాలరాజు,వి.హరిక్రష్ణ,స్వాబి హరిక్రిష్ణ,వంతల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం కు కేంద్రం ప్యాకేజీ





- సంబరాలు చేసిన టిడిపి శ్రేణులు

**విశాఖ దక్షిణం,పెన్ పవర్,జనవరి 17 :**కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన టిడిపి నాయకులు.ఈ సందర్భంగా శు క్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో దక్షిణ నియోజ కవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాష్ట్ర ఎన్టీ ఆర్ వైద్యశాల చైర్మన్ సీతం రాజు సుధాకర్ మాట్లాడతూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఫలించి విశాఖ ఉక్కు పరిశ్రమకు రివైవల్ ప్యా కేజీ కింద కేంద్ర ప్రభుత్వం 11,500 కోట్లు ప్రకటిం చిందని చెప్పారు గత వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పై కనీసం దృష్టి పెట్టలేదు.జగన్ సొంత ప్రయోజనాలు కోసం కేంద్రంతో సంప్రదిం పులు జరిపారు తప్ప ఒక్కసారి స్టీల్ ప్లాంట్ కో సం మాట్లాడలేదు.గత ఐదేళ్లలో వైసిపి ప్రజ లకు మేలు చేసే ఒక్క పని చేయలేదు.నాకు ఎంత మీ కు ఎంత అన్నచందంగా గత ఐదు సంవత్సరా లు వైసిపి ప్రభుత్వం పాలన సాగింది అని ఎద్దే వా చేశారు. సైకో పాలన నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే తెరుకుంటుంది అని అన్నారు
విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీని ప్రకటించిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు , ఉరుకుటి నారాయణరావు ,వార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ ఉరుకుటి గణేష్ , ఐతా మధు,కోరాడ చిన్న , బంగారు రవి శంకర్, సారిపల్లి మహేష్, గణపతి, ముక్కి రామకృష్ణ , షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు

# రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కిల్లో రాజన్ నియామకం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీసీవై పార్టీ పాడేరు ఇంచార్జ్ కిల్లో రాజన్ ను రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ నియమించారు. గిరిజన గ్రామాలలో పర్యటిస్తూ రైతుల కోసం చేస్తున్న పోరాటాన్ని గుర్తించి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయక రైతుల పక్షాన పోరాటం చేస్తామని కిల్లో రాజన్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల కోసం రైతుల సంక్షేమం కోసం శక్తి మేర కృషి చేస్తామని, రైతుల సంక్షేమం కొరకు నిత్యం పోరాటం చేస్తామని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, అన్నం పెట్టే రైతే బాగులేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు రుణ సౌకర్యం, పంట బీమా వంటివి రైతులకు చెల్లించాలని వాటి కొరకు పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 17:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. శు క్రవారం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. ఈనెల 18 నుంచి డిసెంబరు మూడవ శనివారం వరకు విధిగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జగ్గంపేట మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



కార్యక్రమాలపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 17 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు రాష్ట్ర స్వచ్ఛత కోసం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ పేరున ఒక భృహత్తర కార్యక్రమాన్ని కడ ప జిల్లా మదుకూరులో జనవరి 18, 2025 తేది న ప్రారంభోత్సవం చేస్తున్నారని, ఇదే కార్యక్ర మాన్ని 2025 సంవత్సరం జనవరి నుండి డిసెం బరు వరకు ప్రతీ నెల 3వ శనివారం నాడు అన్ని జిల్లాలో జరపాలని కార్యాచరణ మార్గదర్శకాల ను విడుదల చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం విడుద ల చేసిన కార్యచరణ మార్గదర్శకాలపై జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం లో కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీ.వీ ఎంసీ ఉన్నతాధికారులు, జోనల్ కమీషనర్ల తో జివిఎంసి చేపట్టవలసిన కార్యాచరణపై శుక్రవా రం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని, స్వచ్ఛ విశాఖ అభి వృద్ధి దిశగా విశాఖ నగరం లో జీ.వీ.ఎం.సీ పరి ధి లో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అను గుణంగా ప్రజల ఆరోగ్యం కొరకు ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, ఇంటింట తడి -పొడి చెత్త సేకరణ, వాయు కాలుష్య నియంత్రణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ, పరిశుభ్ర మైన తాగునీరు ప్రజలకు అందించడం, పచ్చద నం పెంపొందించడం, సేంద్రియ ఎరువు తయా రీకి ప్రోత్సహించడం మొదలైన థీమ్ సంబంధిత కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం స్వ చ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జ రుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు 2025 జనవరి నుండి డిసెంబరు వరకు ప్రతి నెలలో 3వ శనివారం నాడు విశాఖ నగరం లో నిర్వహిచడం జరుగుతాయనన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యచరణ కార్యక్రమం జీవీఎంసీ 3వ జోన్ పరిధి శివాజీ పార్కులో జనవరి 18న 3వ శనివారం నాడు విశాఖ జిల్లా కలెక్టరు ఎమ్. ఎ న్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని కమీషనరు తెలిపారు.ఈ సమీ క్షా సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఆర్.సోమ న్నారాయణ, ప్రధాన ఇంజనీరు పి.శివప్రసాద రాజు, ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభా కరరావు, డిసిఆర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ యు సిడి పి.ఎమ్.సత్యవేణి, పర్యవేక్షక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, ఏఎమ్ఓహెచ్ లు, కార్యని ర్వహక ఇంజనీర్లు, ఏపీడీలు తదితరులు పాల్గొ న్నారు.




# నేడు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్.

మండల ప్రజా పరిషత్, అభివృద్ధి అధికారి.

**అరకులోయ పెన్ పవర్ 17 :**అరకులోయలో ప్రతి గ్రామపంచాయతిలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారి శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కలెక్టర్, అల్లూరి జిల్లా వారి ఆదేశములు పురస్కరించుకొని. డివిజినల్ పంచాయతి అధికారి, పాడేరు వారి ఆదేశములు పురస్కరించుకొని. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం అరకులోయ మండల పరిధిలో అందరు మండల స్థాయి అధికారులు, మీ సిబ్బందితో కలసి అరకులోయ ఆర్టీసీ బస్సుస్టాండ్ జంక్షన్ వద్దకు శనివారం ఉదయం 10.00 గంటలకు హాజరై . మనవ హారం మహాత్మా గాంధీ ఫోటోకు పూల మాల ఆవిష్కరణ, ప్రతిజ్ఞ చేపట్టాలని సూచించారు. గార్బేజ్ హీప్స్ సుభ్రపర్చుట, మంచి నీటి ట్యాంక్లు సుభ్రపర్చుట క్లోరినేషన్ చేయించుట, కాలువలు సుభ్రపర్చుట,ఉపాధి హామీ ద్వార అమృత్ సరోవర్ (మినీ ట్యాంక్లు) ప్రారంభించుట.గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమం ద్వార ఐహెచ్హెచ్ఎల్/ వ్యక్తిగత మరుగుదొడ్లు కమ్యూనిటీ సోక్ పిట్స్ ప్రారంభ ఉత్సవాలు నిర్వహించుట. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమము విజయవంతం చేయుటకు అందరు మండల స్థాయి సిబ్బంది మీ సిబ్బందితో హాజరు కావాలని వారు సూచించారు.పంచాయతి కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో మీ పంచాయతీల యందు స్వచ్ఛ ఆంధ్ర. స్వచ్ఛ దివాస్ విజయవంతం చేయాలని పేర్కొన్నారు. పంచాయతిల యందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ బ్యానర్లో తప్పక ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమమునకు మీ పరిధిలో ఎంపీటీసీ సబ్యులను, సర్పంచ్, వార్డ్ మెంబర్లను హాజరు కావాలని ఒక పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు.

## జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులు 20న రిపోర్టు చేయాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 17 :**చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులు ఈనెల 20వ తేదీన కళాశాలలో రిపోర్టు చేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి కోరారు. నిరుద్యోగ యువతీ యువకులతో పాటు తృతీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇంటర్నేషిప్ కొరకు రిపోర్ట్ చేయాలన్నారు. అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు కూడా కళాశాలకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

## అప్పన్న స్వామిని దర్శించుకున్న..

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.త్రినాథ రావు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని బేడమండపం ప్రదక్షణం చేశారు.అంతరాలయం లో పూజల్లో పాల్గొన్నారు.పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.వారికి కార్యనిర్వహణ అధికారి త్రినాథ రావు, సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనందకుమార్, సూపరింటెండెంట్ జి వి ఎస్ కే ప్రసాద్ స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

## ఫిబ్రవరి 5 నుండి 8 వరకు తోటపల్లి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం



**పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 17 :** తోటపల్లి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంను ఫిబ్రవరి 5 నుండి 8వ తేదీ వరకు నిర్వహించుటకు ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ నిర్ణయించాయి. దేవాదాయ శాఖ సౌజన్యంతో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ ఆలయ అభివృద్ధి పనులను వచ్చే పట్టింది. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ సభ్యులు కార్యక్రమాలను వివరించారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ మదభినవోద్దండ విద్యా శంకర భారతీ స్వామి వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో ప్రతిష్ట కార్యక్రమాలు, ఫిబ్రవరి 8వ తేదీన వార్షిక కళ్యాణోత్సవంలో జరుగుతుందని వారు వివరించారు. 7వ తేదీన యంత్ర ప్రతిష్ట మరియు కుంభాభిషేక మహోత్సవము జరుగుతుందని పేర్కొన్నారు.

గిజబ వాస్తవ్యులు ప్రసాద్ లక్ష రూపాయలు చెక్కును విరాళంగా కలెక్టర్ చేతులు మీదుగా ట్రస్ట్ కోశాధికారి తామడ దుర్గారావు కు అందచేశారు.

ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ డి పారి నాయుడు, ట్రస్ట్ కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి, కో మేనేజింగ్ ట్రస్టీ చుక్క భాస్కరరావు, ట్రస్టీలు గొట్టాపు తవిటి నాయుడు, సత్యం మాస్టర్, వడ్డీ మహేష్, హరి, టి శివ కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ హోల్డ్ సర్వే ప్రక్రియను 30లోగా పూర్తి చేయాలి

- న్యూ వెంకోజీపాలెం-1 సచివాలయం ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్
- సిబ్బంది పనితీరు, ప్రగతి సాధన, హాజరు శాతం ఇతర అంశాలపై ఆరా



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్టణం, జనవరి 17 :** ప్రత్యేక లక్ష్యాల సాధనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన హౌస్ హోల్డ్ సర్వే ప్రక్రియ ను జనవరి 30వ తేదీ లోగా పూర్తి చేయాలని, సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్య వహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జోన్ -3 పరిధి న్యూ వెంకో జీపాలెం-1 సచివాలయాన్ని శుక్రవారం మధ్యా హ్నం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరు, ప్రగతి సాధన, హాజరు శాతం తదితర అంశాలపై ఆరా తీస్తూ ఆయా రికార్డులను తని ఖీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకు నేందుకు నిత్యం శ్రమించాలని హితవు పలికా రు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఎంఎస్ఎంఈ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఈకే వైసీ, మిస్సింగ్ సిటిజన్స్ డేటా సర్వే ప్రక్రియలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదే శించారు. సచివాలయ సిబ్బంది సమయ పాల న పాటించాలని, బాధ్యతగా వ్యవహరించాలని పర్యటనలో భాగంగా కలెక్టర్ సూచించారు.

ఈ క్రమంలో ఆయన వెంట జిల్లా సచివాల యాల కో-ఆర్డినేటర్ ఉషారాణి, స్థానిక జోనల్ కమిషనర్, ఇతర అధికారులు ఉన్నారు.

## తీవ్ర అనారోగ్యం సంభవిస్తే డోలి మోతలే గతి





### గిరిజనుల కష్టాలు తీరేది ఎప్పుడు


### ప్రభుత్వాలు మారుతున్న తీరని గిరిజన ప్రజల కష్టాలు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ సెప్టెంబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ గుణాలలంక ప్రజల కష్టాలు తీరటం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గిరిజన ప్రజల కష్టాలు తీరటం లేదు. గూనాలలంక గ్రామానికి చెందిన గెమ్మెల దేవి కి పురిటి నొప్పులు రావడంతో ఆమెను హుటా హుటిన ఆసుపత్రికి తరలించడం కొరకు ఆమె బంధువులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం,కాలువలకు వంతెనలు లేకపోవడం తో గ్రామానికి అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి.దీంతో గర్భిణీని గ్రామస్తులు కుటుంబ సభ్యులు డోలిమోత ద్వారా ఆసుపత్రికి తరలించారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రజా



ప్రతినిధులు గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అశ్లీల వీడియోలతో 'హానీ ట్రాప్'కు




- పాల్పడే నేరగాళ్ళ ఉచ్చులో పడవద్దు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 17 :**మహిళల డిపిలు, వాయిస్, వీడియోలతో వచ్చే కాల్స్ తో 'హానీ ట్రాప్'లకు పాల్పడే సైబరు నేర గాళ్ళ ఉచ్చులో పడవద్దని,అటువంటి సైబరు నేరగాళ్ళ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉం డాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 17న పిలుపు నిచ్చారు. 'హానీ ట్రాప్' మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా రూపొందించిన 'హానీ ట్రాప్' షార్టు వీడియోను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లా డుతూ - వివిధ సైబరు మోసాలు పట్ల ప్రజలను అప్రమత్తం చేసేందుకు జిల్లా పోలీసుశాఖ ప్రత్యే కంగా షార్టు ఫిల్మ్ ను రూపొందించి, సైబరు మోసాలు పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నా రు. ఇందులో భాగంగా 'హనీ ట్రాప్' పేరుతో కొంతమంది మహిళలు ప్రజలను ఉచ్చులోకి ఏవిధంగా దింపుతారని, ఆయా మోసాల నుండి ఎలా బయటపడాలన్న విషయాన్ని షార్టు ఫిల్మ్ రూపొందించి, నేడు ఆవిష్కరించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ షార్టు ఫిల్మ్ ను సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా ప్రజ లకు మరింత చేరువ చేసి,వారిని మరింత అప్ర మత్తం చేస్తామన్నారు. ఈ తరహా నేరంలో డ బ్బుల కోసం కొంతమంది వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని,వారితో ఫోను, వాట్సాప్ సంభాషన లు, వీడియో కాల్స్ చేసి, ప్రేమ, సెక్స్ పేరుతో ఉ చ్చులోకి దించి, వారితో చేసిన సంభాషణ లను, వీడియోలను మార్ఫింగ్ చేసి, అశ్లీలంగా మార్చి, ఆయా



వీడియోలను సోషల్ మీడియాలోను పోస్టు చేస్తామని లేదా ఫోను కాంటాక్ట్ ఉన్న ఫో ను నంబర్లుకు పంపుతామని బెదిరింపులకు పా ల్పడతారని, వీటిని వైరల్ చేయకుండా ఉండా లంటే తాము సూచించిన బ్యాంకు ఖాతాకు లేదా ఫోను నంబరుకు డబ్బులు పంపాలని కోరతారన్నారు.ఈ తరహా నేరాలకు పాల్పడే వారికి భయపడి, చాలా మంది వ్యక్తులు భారీగా డబ్బులను నష్టపోడం లేదా ఆత్మహత్యలకు

పాల్పడుతున్నారన్నారు. ఇలా బెదిరింపులకు పాల్పడే సైబరు మోసగాళ్ళకు ఎట్టి పరిస్థితు ల్లోను భయపడవద్దని, ఎటువంటి ఆలస్యం చేయకుండా వారిపై స్థానిక పోలీసు స్టేషనులో ను లేదా సైబరు క్రైం పోర్టల్ కు లేదా 1930కు ఫోను చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ కోరారు. మనకు పూర్తిగా పరిచయం లేని వ్యక్తులతో చా టింగు చేయడం, సంభాషించడం, న్యూడ్ ఫోటో లను పంపడం, వారి ఉచ్చులో పడడం ఈ తర హా నేరాలకు ప్రాథమిక కారణంగా మారుతు న్నాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

కావున, ప్రజలందరూ అప్రమత్తంగా వ్యవహరిం చాలని, పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించడం,'హనీ ట్రాప్'లో పడకుండా జాగ్ర త్తలు చేపట్టడం శ్రేయస్కరమని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ విజ్ఞప్తి చేసారు. ఈ షార్టు వీడీయోను రూపొందించిన విశాఖపట్నంకు చెందిన మీడియా ఎఫెక్స్ సభ్యులను, షార్టు ఫిల్మ్ లో నటించిన పి.హరి ని జిల్లా ఎస్పీ అభి నందించి, ప్రశంసా పత్రంను అందజేసారు.

ఈ షార్టు ఫిల్మ్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజ యనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఎఫెక్స్ మీడియా యజమాని సంతోష్, హరి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన ఐటీడీఏ పీవో



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 17 :**గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు కోట రామచంద్రపురం ఐటీడీఏ నూతన పిఒ కె రాములు నాయక్ కి సూచించారు. శుక్రవారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె రాములు నాయక్ కలిశారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి గిరిజన అభివృద్ధికి తోడ్పడాలని బాలరాజు తెలిపారు .ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో ఐటీడీఏ నీ ప్రగతి పదంలో నడిపిస్తానని రాములు నాయక్ తెలిపారు.

## పోలీసుల అదుపులో 14 మంది జూదరులు

ఎస్సై వెంకటేష్

**గంగవరం, పెన్ పవర్, జనవరి 17:**మండలంలోని మొల్లేరు, బి శివరాం పట్నం గ్రామ శివారులో జూదలు ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని గంగవరం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. మొల్లేరు గ్రామ శివారులో జూదాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో గంగవరం ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో దాడి చేసి 14 మందిని అదుపులకు తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు .

## అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదు-ఎస్సై వెంకటేష్



**గంగవరం, పెన్ పవర్, జనవరి 17:**మొల్లేరు గ్రామ శివారులో గల కాటు మహేశ్వర స్వామి జాతర మహోత్సవాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించరాదని గంగవరం ఎస్సై వెంకటేష్ సూచించారు. శుక్రవారం మొల్లేరులో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో ఏటువంటి అశ్లీల నృత్యాలు గాని, అసాంఘిక కార్యక్రమాలు, జూదలు నిర్వహించరాదన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతర విజయవంతం అయ్యేవిధంగా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## వెంటిలేటర్ పై ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం కి

**ఎన్డీఏ ప్రభుత్వం10 వేలు 300 కోట్ల రూపాయ లు ప్రకటన**






**ములగాడ ,పెన్ పవర్, జనవరి 17 :**విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్ ఎక్కడికి పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో విశాఖ ఉక్కు కర్మాగారం తిరిగి ఊపిరి పీల్చుకుంది అని పశ్చిమ నియోజ కవర్గం ఎమ్మెల్యే గణబాబు అన్నారు.గత ప్రభు త్వంలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంని అప్పుల ఊబిలో ఉంచి, స్టీల్ ప్లాంట్ భూములను అమ్మ కానికి సిద్ధమైన సందర్భాలు ఉంటే ఎ.న్డీ.ఏ. ప్ర భుత్వం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చొరవతో ప్రధాని మోడీ సహకారంతో కాబినెట్ ఆమోదం తో విశాఖ ఉక్కుకర్మాగారంకి 10 వేలు 300కోట్ల రూపాయలు ప్రకటన వెలువడటం హర్షించదగ్గ విషయం అని ప్రభుత్వ విప్ గణబాబు అన్నా రు కష్టాలలో ఉన్న స్టీల్ ప్లాంట్ తిరిగి లాభలాబా ట పట్టడానికి, అలాగే కొన్ని నెలలుగా కార్మికుల లో ఉన్న అభద్రతాభావం నేటితో ఫుల్ స్టాప్ పడింది అని వెంటిలేటర్ పై ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం కి ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే 1650 కోట్లు ఇచ్చి కర్మాగారం మొదట పూర్తి సామర్థ్యంతో నడిచే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పూనుకుంది, ఇప్పుడు ఏకంగా పదివేల కోట్లు పైగా కేంద్ర క్యాబినెట్ ఆమోదం పేషెంట్ గా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం పూర్తి ఆరోగ్యంతో నడి చి వెళ్లే విధంగా ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, నాయుడు,డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కి సాధ్యపడిందని ప్రభుత్వ విప్ గణబాబు పలికారు.

## విద్యుత్ బిల్లులను ఈస్టన్ పవర్ యాప్ లో కట్టండి

**ఏపీ ఈపీడీసీఎల్ డి.ఈ.ఈ. కోట్ల సన్నీ రాంబాబు.**



**చింతపల్లిపెన్ పవర్ జనవరి 17 :**-ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ బిల్లులను చెల్లించే వినియోగదారులు ఈస్టన్ పవర్ యాప్ ద్వారా చెల్లించాలని డి ఈ. ఈ. సన్నీ రాంబాబు తెలిపారు. గతంలో విద్యుత్ వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం విద్యుత్ బిల్లులు కట్టే వారనీ, అయితే ప్రస్తుతం ఈస్టన్ పవర్ యాప్ ద్వారా ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, క్రెడిట్ కార్డ్ డెబిట్ కార్డ్ నెట్ బ్యాంకింగ్ లలో విద్యుత్ బిల్లులను చెల్లించడం సులభతరం అని అన్నారు. ఫోన్ లో ప్లే స్టోర్ లోకి వెళ్లి ఈస్టన్ పవర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ఆఫీసులో గంటల తరబడి నిలబడి బిల్లులు కట్టే బదులు ఇంటిలోనే ఉంటూ ఈస్టర్న్ పవర్ యాప్ లో విద్యుత్ బిల్లులను చెల్లించే విధానం చాలా సులువుగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ ఏ.ఈ. వనము ప్రభాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న..

- మాజీ శాసనసభ్యులు మళ్ల విజయప్రసాద్






**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 17 :** పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవరి 26 తేదీ రిపబ్లిక్ డే సందర్భంగా జరుగు మెగా రక్తదాన శిబిరానికి మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ అరుణ కుమారి దంపతులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీవీఎస్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్, 60వ వార్డ్ కార్పొరేటర్ పీవీ సురేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రాయపు రెడ్డి అనిల్ కుమార్, డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్, 92వ వార్డ్ అధ్యక్షులు గొర్లె అప్పల స్వామి నాయుడు, మళ్ల శివ, ఎస్సీ ఎస్టీ సెల్ మోనార్టింగ్ కమిటీ మెంబర్ పూండి. మల్లేశ్వరరావు, దొడ్డి సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ‘విద్యుత్ శాఖే’,,,పట్టణ ప్రణాళిక శాఖ అయితే,,,!


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
విద్యుత్ అధికారులే అక్రమాలకు పాల్పడితే..!





- యదేచ్ఛగా రోడ్లు ఆక్రమణలు
- ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థలం కేటాయించని భవన నిర్మాణదారులు
- నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు
- విభాగాలు వేరైనా తామంతా ఒక్కటే,,,తీరు మారని అధికారులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 17:** తూర్పునియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి ఆరిలోవ సబ్ స్టేషన్ పరిధి ఆరిలోవ,పెద్దగదిలి. సంతపాలెం గాంధీనగర్ రవీంద్ర నగర్.అరిలోవకాలనీ శ్రీకాంత్ నగర్.దారపాలెం పైనాపిల్ కాలనీ.ప్రాంతాలలో అనధికార నిర్మాణాలు, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణ సమయంలో బహుళ అంతస్తు భవనాలకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించకపోవడంతో జీవీఎంసీ రహదారులపైనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులకు. జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినా నిమ్మకు నీరెత్తినటు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇటువంటి వాటిపై చర్యలు శూన్యం.నిర్మాణాల వద్ద ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్న,చేసిన అధికారులపై చర్యలు చేపట్టకపోవడంతో నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణ పరిధిలో ట్రాన్స్ఫార్మర్లకు ఏర్పాటుకు స్థలం కేటాయించకపోవడం,8 లేదా 5 అడుగుల రోడ్లలో భారీ భవనాలకు అనుమతులు ఇవ్వడం నిర్మాణాలు పూర్తయిన అనంతరం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అదే ప్రాంతంలో ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధం. అధికారుల శాఖలు వేరైనా తీరు మారని అధికారులు అనుమతులను ఇస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలలో నిర్మాణదారులకు నిర్మాణ భారం తగ్గుతుంది.జీవీఎంసీ రహదారులపై అనధికారకంగా విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫర్లను రోడ్లపై నిర్మించడం వలన రాకపోకలకు అంతరాయం ఏర్పడడమే కాకుండా,వర్షాలు సంబంధించినప్పుడు ట్రాన్స్ఫర్లను రోడ్డుపై ఉండడం వలన చిన్న పిల్లలు వృద్ధులు, పశు వులు,జంతువులకు ప్రమాదాలు వాటిల్లె అవకాశం ఉంది.దీనిపై అధికారులు స్పందించి ఇటువంటి నిర్మాణాలపై అనధికారకంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు ప్రజలకు ఇబ్బందిగా లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.తద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటాయి.నిర్మాణ సమయంలో నిర్మాణదారులు బహులంతస్తులు భవనాలకు ట్రాన్స్ఫర్ మార్పులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇళ్లను భవనాలను నిర్మించుకోవాలి జీవీఎంసీ రహదారులపై వీటిని ఏర్పాటు చేయడంపై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.అపార్ట్మెంట్స్ డార్మెట్రీ నిర్మాణ సమయంలో జీవీఎంసీ అధికారులు. విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించే వాటిపై దృష్టి సారించాలని అటువంటి నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.









# మాదక ద్రవ్యాల నియంత్రణకు



**సంకల్ప రథం'తో ప్రచారం**

**విజయనగరం రూరల్ సి.ఐ బి.లక్ష్మణరావు**

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 17 :**మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను యువతకు వివరించి, వారిని మాదక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసేందుకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ‘సంకల్ప రథం’తో ప్రచారం చేపడుతున్నట్లుగా విజయ నగరం రూరల్ సర్కిల్ సిఐ బి.లక్ష్మణరావు జన వరి 17న తెలిపారు.ఈ సందర్భంగా విజయనగ రం రూరల్ సి.ఐ బి.లక్ష్మణరావు మాట్లాడుతూ విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ యువ తతోపాటు డ్రగ్స్కు అలవాటు ఉన్న వ్యక్తులు, ప్రజలకు ‘సంకల్పం’ కార్యక్రమాన్ని మరింత చేరు వ చేసి, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంకల్పించి ప్రత్యేకంగా రూపొందించిన ‘సంకల్ప రథం’ తో ప్రజల్లో మరింత చైతన్యం తీసుకొని వచ్చేందుకు గాను జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఇందులో భాగంగా విజయనగరం రూరల్ సి.ఐ బి.లక్ష్మణ రావు ఎస్ఐ వి. అశోక్ కుమార్ మరియు వారి సిబ్బంది కలిసి విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలో గల ద్వారపూడి,గుంకలాం, కొండకరకాం, జమ్ము, బిసి కాలనీ మరియు విటి అగ్రహారం గ్రామాలను సందర్శించి ఆయా గ్రామా ల్లో ‘సంకల్ప రథం’ వాహనాన్ని నిలిపి, వీడియో లు











ప్రదర్శించి ప్రజలకు, యువతకు మాదక ద్ర వ్యాలు, డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధా లు, దుష్ప్రభావాల గురించి, రహదారి భద్రత, మహిళల భద్రత, సైబరు మోసాలు వివరిస్తూ అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల విని యోగంతో యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి జోలికి పోకుండా మం చి వైపు పయనించాలన్నారు. మత్తు పదార్ధాలు వినియోగం వలన కలిగే






అనర్ధాలను వీడియోల ద్వారా వివరించి అవగాహన కల్పించారు. సైబరు మోసాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబరు మోసానికి గురైతే 1930కు ఫిర్యాదు చేయాలని విజయనగరం రూరల్ సి.ఐ.బి. లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ఎస్ఐ వి. అశోక్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది ఆయా గ్రామాల్లో యువత, ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకుంటాను

● పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 17 :**-ఓటు వేసి అసెంబ్లీకి పంపించిన నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ఆ రుణాన్ని సాధ్యమైనంత వరకు తీర్చుకుంటానని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామానికి ఆయన విచ్చేశారు. ఎమ్మెల్యే అభిమాని చుండ్రు సూరిబాబు చుండ్రు చిన్నబ్బాయి ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రాజు గెలుపొందితే 101 కొబ్బరికాయలు కొడతామని మొక్కు కున్నారు. ఆ ముక్కును తీర్చుకునే క్రమంలో పండగ నిమిత్తం ఆహ్వానం మేరకు ఆయన సోమవారం గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ఏర్పడిందని, సూపర్ సిక్స్ జాడే లేదన్నారు. అబద్ధపు , సాధ్యం కానీ హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పటివరకు మహిళల ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆ రుణాన్ని తీర్చు ఉంటానని ఆయన అన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి సన్యాసిరావు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సాగిన గంగన్న పడాల్, మాజీ ఎంపీపీ భూసరి కృష్ణారావు, తమ్మింగుల సర్పంచ్ షమితు లక్ష్మయ్య, కుడుము సారి సర్పంచ్ ఆగూరు కోటి బాబు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వనగలబెల్లి బాబు, సుండ్రు చిన్నబ్బాయి, కిలో ఆనంద్, పీసా కమిటీ సభ్యులు వీర వెంకట సత్యనారాయణ, మహేష్, కింటలంగి కృష్ణ, భీమరాజు ,సుండ్రు సూరిబాబు ,శోభ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు మరణాలు నివారణ కు అంగన్వాడి కార్యకర్తలు చర్యలు చేపట్టండి.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 17:** గ్రామాల్లో గర్భవతులు, శిశు మరణాలు చోటు చేసుకోకుండా అంగన్వాడీ కార్యకర్తలు ముందస్తు అవగాహన కల్పించి వాటి నివారణ కు కృషి చేయాలని ఐసిడిఎస్ సిడి పి ఓ విజయకుమారి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం పి ఓ చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రాలకు ఈ ఏడాది సరఫరా చేసే వివిధ వ్యాధుల నివారణ కు ప్రభుత్వం పంపిణీ చేసే మందులు కీట్లను పి ఓ కార్యకర్తలకు అందజేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మండల పరిదిలో ఉన్న అన్ని అంగన్వాడీ, మినీ కేంద్రాల్లో ప్రతి శుక్రవారం ఆయా గ్రామ మహిళలు, పెద్దలు, గర్భిణీలు, బలింతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధానంగా బాల్య వివాహాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. చట్ట రీత్యా నేరం అయ్యేటటు వంటి అలాంటి వాటిపై మహిళలకు అవగాహన పరచటం ద్వారానే వాటిని అరికట్టవచ్చునని పి ఓ అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేసారు. పుట్టిన బిడ్డకు రక్తహీనత రాకుండా తగిన పోషణ అందించాలటం తోనే రక్తహీనత సాధ్యం అవుతుందని ప్రతి తల్లిదండ్రులకు తెలియపర్చాలని అన్నారు. ఈ సమావేశంలో సుపర్వైజర్లు సునీత, బాలమణి, కొండమ్మ, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

● తెలంగాణ ప్రిన్సిపల్ జడ్జ్ జస్టిస్ ప్రభాకరరావు



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామిని తెలంగాణ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఆదిలాబాద్ మరియు తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకరరావు స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, బేడా మండపం ప్రదక్షణ చేశారు. అంతరాలయం పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి ఈవో, డిప్యూటీ ఏఈఓ కార్య నిర్వహణ అధికారి రాధా, సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనందకుమార్ స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి జగడం





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమతి జగడం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వి త్రినాథరావు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకొని, బేడా మండపం ప్రదక్షణం చేశారు. అంతరాలయం పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి ఈవో వి త్రినాథరావు, సహాయ కార్యనిర్వాహణాధికారి ఆనందకుమార్, సూపరింటెండెంట్ జీ వీ ఎస్ కె ప్రసాద్ స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

# ఉపాధి హామీ కూలి 250 రోజులు కల్పించాలి





- దినసరి కూలీ 600 రూపాయలు చెల్లించాలి
- పని ప్రదేశంలో టెంట్, మెడికల్ కిట్లు సిద్ధపరచాలి.
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 17.** ఉపాధి హామీ కూలీ పని దినాలు 250 రోజులు కల్పించి, దినసరి కూలీ 600 రూపాయలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు శుక్రవారం నిరసన చేపట్టారు. మండలంలో గల వనుగుమ్మ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో కలసి ఉపాధి హామీ పథకం దినసరి కూలీ 600రూ పెంచాలని, 250 పని దినాలు కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద కూలీ పనులు చేసేవారి సమస్య చాలా తీవ్రంగా ఉందని, ఎంతో కష్టపడి చెమటోడ్చి పనులు చేస్తున్నప్పటికీ వచ్చే ఎన్ఆర్ఈజీఎస్ కూలి డబ్బులు పనికి తగ్గట్టు లేదన్నారు. పెరుగుతున్న ధరలు అనుగుణంగా కూలి డబ్బులు పెంచాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు 250పని దినాలు పెంచి ఉపాధి హామీ కూలీలకు ఆదుకోవాలని కోరారు. గతంలో పని ప్రదేశంలో మెడికల్ కిట్, టెంటు అందుబాటులోకి ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడ ప్రధమ చికిత్స కిట్లతో పాటు టెంట్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేయుటకు పనిముట్లు ప్రభుత్వం అందించాలని, ఉపాధి హామీ కూలీ డబ్బులు 15 రోజులకే చెల్లించాలని ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ చండల్, ఎస్ శాంతన్న, ఎన్ దొమ్మురు, ఎస్ సుఖ్ దేవ్, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సింహగిరిపై ఘనంగా తిరువీధి రాపత్తు ఉత్సవాలు





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 22 :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం సింహగిరిపై రాపత్తు ఉత్సవాలు తిరువీధిలో స్వామి, దేవేరుల ఉత్సవమూర్తులు పదిరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తం స్వామి వారికి శ్రీ యోగానంద నరసింహస్వామి అలంకరణ చేసి, శ్రీదేవి, భూదేవి సమేతంగా సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు. మహిళల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివా సాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. 19 వరకు జరిగే ఉత్సవాల్లో రోజుకో అలంకారం లో స్వామివారికి తిరువీధి నిర్వహిస్తారు.

## దొరగూడ రహదారిని పరిశీలించిన సర్పంచ్, ఎంపిటిసి





**అంగన్వాడి కేంద్రం ఏర్పాటు, ఉపాధి హామీ పనులు కల్పనకు కృషి చేస్తామని హామీ**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 17.** మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ ఉబ్బెంగుల నుండి దొరగూడ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రహదారిని లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రీనాథ్, ఎంపిటిసి వి సాధురం, ఉప సర్పంచ్ సత్యంతో కలసి శుక్రవారం పరిశీలన చేశారు. దొరగూడ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా డబ్ల్యూబిఎం రహదారి నిర్మాణం జరుగుతుందని, రహదారి నిర్మాణాన్ని పరిశీలించడానికి దొరగూడ గ్రామంలో పర్యటించమన్నారు. పంచాయతీ పరిధిలో గల ఉబ్బెంగులా నుండి దొరగూడ గ్రామం వరకు సుమారు 6 కిలోమీటర్లు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. దొరగూడ గ్రామంలో త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు చేపడతామన్నారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు, ఉపాధి హామీ పనుల కల్పనకు కొరకు గ్రామస్తులు తమ దృష్టి తీసుకువచ్చారని ఆ సమస్యలు పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మణ్, వి సురేష్, కే సోంబ్ర గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ స్వామివారిని దర్శించుకున్న..

ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భానుమతి





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఎస్ భానుమతి శ్రీ స్వామివారి ని దర్శించుకు న్నారు. వారికి ఆలయ కార్యనిర్వహణ అధికారి వి త్రినాథరావు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, బేడా మండపం ప్రదక్షణ చేశారు. అంతరాలయం పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి ఈవో, డిప్యూటీ ఏఈఓ కార్య నిర్వహణ అధికారి రాధా, సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనందకుమార్ స్వామివారి శేష వస్త్రం, జ్ఞాపిక, ప్రసాదం అందజేశారు.

# విశాఖ ఉక్కు పూర్వవైభవంకై కూటమి ప్రభుత్వం చారిత్రాత్మిక అడుగులు







**గాజువాక పెన్ పవర్ జనవరి 17:** విశాఖ స్టీల్ ప్లాంట్ పూర్వైభావానికి అద్భుతమైన ప్యాకేజీ ప్రకటించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి. విశాఖ ఉక్కు ఆంధ్రులకు అనే నినాదంతో అలుపెరుగని పోరాటం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి. విశాఖ స్టీల్ ప్లాంట్ తోటే నవ్యాంధ్రప్రదేశ్ భవిష్యత్తున రీతిలో అవివరామ కృషిచేసిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి , ఆమరణ నిరాహార దీక్షతో విశాఖ ఉక్కు ఉద్యమానికి ఢిల్లీ స్థాయిలో కదలికి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి పార్లమెంట్ సభ్యుడిగా విశాఖ ఉక్కు కార్మికులు నిర్వాసితులకు అండగా ఉంటూ ఈ ప్రక్రియలో కీలకపాత్ర పోషించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గాజువాక నియోజవర్గ టిడిపి జనసేన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాత గాజువాక జంక్షన్ లో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి కోన తాతారావు . బిజెపి ఇన్చార్జ్ కర్ణం రెడ్డి నరసింహారావు జీవీఎంసీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు , గంధం శ్రీనివాసరావు మళ్ళీ ముత్యాల నాయుడు తల్లి గోవింద్ రెడ్డి స్టీల్ టిఎన్పిసి నాయకులు జిల్లా రామ్మోహన్ కోగంటి లెనిన్ బాబు బాబు గారు. జనసేన రాష్ట్ర నాయకులు గడసాల అప్పారావు. గంధ వెంకటరావు.నమ్మి సింహాద్రి గారు. రట్టి వాసు సింగూర్ అనంతు. సింగపల్లి. దేవుడు కూన వెంకటరావు. బైపల్లి గాంధీ పంచదారల ఉగ్రం గుమ్మం నరేంద్ర తల్లిదండ్రులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

- భద్రత మాసోత్సవాలు సందర్భంగా డిటిసి పిలుపు.



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 17:** హెల్మెట్ ధరించి తమ అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవాలని కాకినాడ జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఉప శాఖాధికారి కె శ్రీధర్ పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక ఆర్టీవో ఆఫీసులో వివిధ ఆటో సంఘాల, ఇతర వాహనాల సంఘాల నాయకులతో రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు సమావేశం అయ్యారు ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ 2024 లో రోడ్ ప్రమాదృశ్య 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని వారిలో చాలా మంది ధరించకపోవడం ముఖ్య కారణం అని తెలిపారు. అలాగే వాహనదారులు రావణా గార్లు తమ ప్రయాణం సుగమముగా జరిగే విధముగా అన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాలుగు చక్రాల వాహన డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలని అలాగే ద్విచక్ర వాహదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్ని రకాలు చర్యలు తీసుకుంటున్న సరే వీరు సరైన డ్రైవింగ్ రక్షణ చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. అలాగే ఆటోలో ముగ్గురు కన్నా ఎక్కువ మందిని తీసుకెళ్లకూడదని స్కూల్ ఆటోలు ఆరుగురు విద్యార్థులు మించి ఎక్కించుకోకూడదని తెలిపారు. ప్రయాణ రక్షణ చర్యలు తీసుకొని వాహదారులపై ప్రభుత్వ ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని తగిన కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హిట్ అండ్ డ్రైవ్ కేసుల్లో మరణించిన వారికి ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారము ఎప్పటికీ చాలామందికి ఆర్థిక సహాయం ఆర్థిక సహాయం అందించామని గుర్తుచేశారు. . వాహదారులు డ్రైవర్లు ఇతరులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మురళీకృష్ణ డాక్టర్ పద్మావతి రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిబసు 15 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 17:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రి గా సేవలు అందించి చరిత్ర సృష్టించిన సిపిఎం నేత జ్యోతిబసు 15 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో ఘనంగా నివాళులు అర్పించారు.

సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఎం జిల్లా కమిటీ సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, నగర కమిటీ సీనియర్ నేత కె. సత్తిరాజు లు జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లండన్ లో ఉన్నత విద్యను అభ్యసించిన జ్యోతిబసు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసారని కొనియాడారు. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తొలితరం నేతగా ఉన్న జ్యోతిబసు సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యుడు గా కష్టజీవుల హక్కులకోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా విరామం లేకుండా 23 సంవత్సరాలు పనిచేసిన జ్యోతిబసు భూ సంస్కరణలు అమలు చేసారని, పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి గ్రామీణ పేదలను పాలనలో భాగస్వాములను చేసారన్నారు. స్వయంగా రైల్వే వర్కర్స్ యూనియన్ స్థాపించి నడిపించారన్నారు. 1996 లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నాయకత్వం వహించి ప్రధాని పదవి చేపట్టాలని ఆనాడు అనేక పార్టీలు జ్యోతిబసు ను కోరాయన్నారు. పార్టీ నిర్ణయం ప్రకారం ఆయన ప్రధాని పదవి తిరస్కరించారని తెలిపారు.96 సంవత్సరాలు జీవించిన జ్యోతిబసు దేశ రాజకీయాల్లో చిరస్మరణీయుడు గా నిలిచారని, ఆయన ఆశయాల బాటలో పయనించాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ ఉన్నత తరగతిలో జన్మించిన జ్యోతిబసు కడవరకు కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడిన మహానేత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. ఎస్. శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, కె. నాగజ్యోతి, లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్. సతీష్, ఎ. ఏడుకొండలు, సిహెచ్.అజయ్, టి. రాజా, రామిరెడ్డి, ప్రసాద్, అదృష్టదీపుడు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ ఐక్యతకు చిహ్నం రాకుర్తివారిపాలెం వీరభద్రుడి ప్రభ



**కొత్తపేట, పెన్ పవర్ జనవరి17:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామం రాకుర్తివారిపాలెంలో సంక్రాంతి పర్వదినాలలో వచ్చు కనుమ పండుగ రోజున గ్రామ ప్రజలు కులాలకు అతీతంగా ఐక్యతగా సంయుక్తంగా ప్రభల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.గతంలో అవగాహన లేక వార్తలో వచ్చిన అర్థాన్ని పెద్దలను వివరణకోరగా గ్రామంలోని అన్ని వర్గాల వారు ఐక్యతతో ప్రబల ఉత్సవాన్ని నిర్వహించుకోవడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని ఇక్కడ గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామానికి చెందిన వీరభద్రుడి ప్రభ గ్రామంలోఅత్యంత ఆకర్షణగా నిలిచింది. ఉదయం గ్రామంలో అందరూ వీరభద్రుడికి విశేష పూజలు ,రంగు రంగుల పూలు తో అలంకరణ చేసి ,చూడముచ్చట గొల్పే విదంగా అందంగా ప్రభను తీర్చిదిద్దినారు.అనంతరం రాకుర్తి వారి పాలెం నుండి ప్రభను యువకులు,భక్తులు అశ్చరభ శరభ అంటూ మోడీ కుర్రు మీదగా పచ్చని పంట పొలాలునుండి స్వామివారి ప్రభను భక్తులు తమ భుజాలపై మోసుకుంటూ సుమారుగా 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిరుత పూడి గ్రామంలోని ,చిట్టిచెరువు గట్టు డ్యాంసెంటర్ నందు ఉత్సవ ప్రాంతంలో నిలిపినారు.ఈసందర్భంగా వీరభద్రుడిని నామం స్మరిస్తూ యువత భక్తి భావం ప్రదర్శించారు. డ్యాం సెంటర్ సమీపంలో ఉన్న ఖాళీ పంట చెలకలో నిర్దేశించిన ప్రదేశంలో జరుగుతున్న తీర్థ మహోత్సవంలో ప్రభను ప్రతిష్టించినారు.అనంతరం వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు వీరభద్రుడి ప్రభను దర్శించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించినారు.

# వైద్యారోగ్య శాఖ నియామకాలపై సమాచారమివ్వండి

- పబ్లిక్ హెల్త్, క్వాలిటీ కన్సల్టెంట్ నియామకాల్లో అవకతవకలు
- ఎప్పటిలాగే ఓ విలేఖరి కొడుక్కి ఉద్యోగం ఇచ్చినట్లు తెలిసింది
- గతంలో గిరిజనులకు చెందిన ఉద్యోగం విలేఖరి కూతురికిచ్చారు
- ఇంత పోటీ ప్రపంచంలో ఈ ఉద్యోగాలకు సింగిల్ డిజిట్ దరఖాస్తులెలా వచ్చాయి
- ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించకపోవటం అన్యాయం
- ఆ నియామకాలను రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ ద్వారా నియామకాలు చేపట్టాలి
- ఆయా ఉద్యోగ నియామకాలపై ఆర్టిఐ ద్వారా సమాచారం కోరిన
- జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు




**పార్వతీపురం పెన్ పవర్ జనవరి 17** వైద్య ఆరోగ్య శాఖ పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన నియామకాలపై సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు సమాచారం కోరారు. శుక్రవారం ఆయన పార్వతీపురంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఆర్టిఐ అధికారిని పి.శిరీష కు సమాచార హక్కు చట్టం సమాచారానికి చెందిన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ నియామకాలు అడ్డగోలుగా జరిగాయని పత్రికల్లో న్యూస్ రావడంతో పాటు పలు ఆరోపణల వచ్చాయన్నారు . అవి ఎంతవరకు నిజమో తేల్చేందుకే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరానన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ఉద్యోగాలతో పాటు టిబి కోఆర్డినేటర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ డిఆర్, హెచ్ఐవి సూపర్వైజర్, అకౌంటెంట్ ఉద్యోగాలు నియామకంలో అవకతవకలు జరిగినట్లు పత్రికలతో పాటు పట్టణం కోడై కూస్తోందన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలో గాని, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గాని ఏ ఉద్యోగాలు నియామకం చేపట్టినా తప్పనిసరిగా ఓ పత్రిక విలేకరి కి ఒక ఉద్యోగం ఇవ్వటం అధికారులు ఆనవాయితీగా చేస్తున్నారన్నారు. గతంలో గిరిజనులకు చెందిన ఓ ఉద్యోగాన్ని ఆ విలేఖరి కూతురికి ఇచ్చారన్నారు. దీనిపై గిరిజన సంఘాలు, గిరిజన నిరుద్యోగులు ఐటిడిఏ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారన్నారు. ఈ నియామకాల్లో కూడా ఆ విలేకరి కొడుకుకి కూడా ఒక ఉద్యోగం అధికారులు కట్టబెట్టినట్లు తెలిసిందన్నారు. ఒక విలేఖరికి ఉద్యోగ నియామకాల్లో ఉద్యోగాలు అప్పగిస్తున్నారంటే, వాటి నియామకం అవకతవకలు జరిగినట్లే అని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో ఆ విలేఖరికి ఎందుకు ఉద్యోగాలు అప్పగిస్తున్నారో అధికారులు చెప్పాలన్నారు. గతంలో జిల్లా ఆస్పత్రిలో కూడా ఆ విలేఖరి సిపార్సుపై పలు ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిసిందన్నారు. విలేఖరని భయంతోనే ఉద్యోగాలు ఇస్తున్నారా లేక ముడుపులు తీసుకొని ఇస్తున్నారా...? అనేది అధికారులు స్పష్టం చేయాలన్నారు. ఏ చిన్నపాటి ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చినా వందలాది దరఖాస్తులు వచ్చే ఇప్పటి పోటీ ప్రపంచంలో పార్వతీపురం వైద్యారోగ్య శాఖ కార్యాలయం చేపట్టిన ఉద్యోగాలకు తక్కువ సంఖ్యలో సింగిల్ డిజిట్ లో దరఖాస్తులు రావడం వెనుక మతలబు జరిగి ఉంటుందన్నారు . ఇంతకీ ఆ విలేఖరి కూతురు, కొడుక్కి ఇచ్చిన ఉద్యోగాల నియామకం అర్హతను బట్టి ఇచ్చారా...? లేదా అనే దానిపై సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి స్పష్టత వస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలన్నీ రిజర్వేషన్లు పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి ఉద్యోగ నియామకాలు చేపట్టడం సరికాదన్నారు . తక్షణమే ఆ నియామకాల అన్నింటిని రద్దుచేసి, కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఆయ నియామకాలపై దర్యాప్తు నిర్వహించాలన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఆయ నియామకాలపై తక్షణమే దర్యాప్తు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పరిపాలన గాడి తప్పిందన్నారు . తక్షణమే ఆయా నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం వచ్చాక పక్కా సమాచారంతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి



ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు





**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 17** కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. 17వ తేదీన 333 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరవగా, 258 మంది అభ్యర్థులు తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఏపీ ఎస్ ఎల్ ఆర్ ఎస్ పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం, కైలాసగిరి వద్ద గల జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ మైదానం నందు ఈ రోజు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జనవరి 17 న నిర్వహించిన పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలకు 333 అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5 గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం పి.ఎం.టి ,పి.ఈ.టి. పరీక్షలు నిర్వహించారు. తదుపరి (మెయిన్ వ్రాత పరీక్షకు ) పరీక్షకు 258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీ పి.నాగేశ్వర రావు, ఇన్స్పెక్టర్ లు ఎస్.బాల సూర్యరావు, టీ.కళ్యాణి, ఎల్.మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐ.టి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు





# 87వ వార్డ్ లో విండ్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం..

ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం





**గాజువాక :పెన్ పవర్ జనవరి 17:** గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధిలో అప్పికొండ రామాలయం ప్రాంగణంలో విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పాల్గొని పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొనేవారు మంచి ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని కోరారు. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ,గ్రామ పెద్దలు,క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన నిప్పుల కుంపటి

గాయాలపాలై చికిత్స పొందుతూ మహిళ మృతి

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 17:** చలి వేస్తుందని కుంపటిని మంచం కింద పెట్టుకుని పడుకున్న మహిళ గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందింది. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన పి.యర్రమ్మ (60) తన కొడుకు, కోడలతో కలిసి ఒకే పోర్షన్ కలిగిన డాబా ఇంట్లో నివశిస్తున్నారు. ఈనెల 15వ తేదీన రాత్రి కొడుకు, కోడలు వారి పిల్లలు ఇంట్లోని గదిలో పడుకోగా యర్రమ్మ బయట హాల్లో పడుకుంది. అయితే చలి ఎక్కువగా ఉండడంతో వేడి కోసం మంచం కింద కుంపటి పెట్టుకుంది. అది కాస్తా ప్రమాదవశాత్తు యర్రమ్మ కప్పుకున్న దుప్పటికి అంటుకోవడంతో ఆమె గాయాలపాలైంది. తెల్లవారుజామున ఇళ్లంతా పొగ కమ్ముకోవడంతో ఊపిరాడక లేచిన ఆమె కుమారుడు, కోడలు వెంటనే గాయాలతో ఉన్న యర్రమ్మను పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ యర్రమ్మ మృతిచెందింది. దీనిపై ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు నవోదయ ప్రవేశ పరీక్ష




**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 17 :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయాలో 2025-26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 18న ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 37 కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 80 సీట్లకు ఈ ఏడాది 8,971 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని, ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షకు ఒక గంట ముందు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు.

## రీసర్వే డేటా సమర్థవంతంగా నిర్వహించాలి

- పెద్దాపురం ఆర్డీవో కత్రెడ్డి శ్రీరమణి



**సామర్లకోట, పెన్ పవర్, జనవరి 17 :** రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఎవరి భూములు వారికే దక్కే విధంగా రీ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని పెద్దాపురం ఆర్డీవో కత్రెడ్డి శ్రీరమణి అన్నారు. సామర్లకోట టిటిడిసి శిక్షణా కేంద్రంలో డివిజన్ పరిధిలోని 11 మండలాలకు చెందిన మండల సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమస్యలకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా సానుకూలంగా పరిష్కరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా రీ సర్వే, డేటా ఎంట్రీ పై పలువురు మండల స్థాయి అధికారులకు పలు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎల్ఓ కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## మరిడమ్మ దేవస్థానంలో మఖ నక్షత్ర పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 17 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో మఖ నక్షత్రం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున అమ్మవారి గర్భాలయంలో ఉన్న మూలవిరాట్టుకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి సుగంధభరితమైన వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో ఏకాగ్రత పెంపొందుతుంది

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప
- శ్రీప్రకాష్ లో జాతీయ స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం






**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 17 :** చదరంగం క్రీడ మేధో క్రీడని, ఈ క్రీడతో విద్యార్థులలో ఏకాగ్రత, సమయస్ఫూర్తి పెంపొందుతాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణంలో స్థానిక రామారావుపేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఐదు రోజులపాటు జరగనున్న 13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్యఅతిథిగా హాజరై తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడారు. నిరంతర సాధన ద్వారా క్రీడల్లో విజయాలు సాధించవచ్చని, క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడి విద్యార్థులు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, రాష్ట్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.వి.శర్మ, శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజిన్ సర్కార్ నిర్ణయంతో విశాఖలో కూటమి నాయకులు సందడి





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 17 :** విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్లాంట్ అభివృద్ధికి అందులో పనిచేసే ఉద్యోగుల భద్రత కూటమి సర్కార్ దేనని ఆయన అన్నారు ఈ మేరకు కేంద్రం రివైవల్ ప్యాకేజీ కింద పదివేల మూడు వందల కోట్లు ఇచ్చేందుకు కేంద్రం క్యాబినెట్ ఆమోదం తెలపడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు ప్లాంట్ ఉనికికి మరోసారి జీవం పోసిన ప్రధాని మోదీ మరియు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం కుటమి నాయకులు భారీ టపాసులు పేల్చారు. నిజంగా పండుగ సంక్రాంతి ఈ ప్రకటనతోనే తెలుగు రాష్ట్రాల్లో వచ్చిందని సంబరాలు జరిపారు. ప్రభుత్వ విప్, గణబాబు ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్కు తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కృషితో కేంద్రప్రభుత్వం సుమారుగా రూ. పది కోట్లు కేటాయించిన నందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, లిబొమ్మిడీ రమణ, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, బంగారు తులసిరామ్ , గొర్లె నరసింగరావు, రమణ, పివిఆర్ నాయుడు, మొక్క అప్పారావు, సలపు రమణ, జిఎం.నాయుడు మరియు టీడీపీ ,బీజేపీ ,జనసేన నాయకులు కార్యకర్తలు మొదలగున్నవారు పాల్గున్నారు.







# అల్లూరి జిల్లాలో విద్యుత్ సౌకర్యం లేని గ్రామం

- స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచిన గిరి పుత్రులకు చిమ్మ చీకట్లోనే జీవితం.
- చంద్రునిపై అడుగులు పెట్టిన ఈ రోజుల్లో ఆ గ్రామస్తులకు చీకటి బ్రతుకులు మారలేదు.
- జిల్లా కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానీ సమస్య.
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 17.** స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడిచినప్పటికీ ఆ గ్రామస్తుల చీకటి బ్రతుకులు మారలేదు. చంద్రునిపై అడుగు పెట్టిన ఈ రోజులో కూడ ఆ గ్రామానికి చీకటి బ్రతుకులు తప్పడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం వైపు పరుగులు పెడుతున్న భారతదేశంలో కనీసం టీవీ చూసే భాగ్యం కూడ తమకు లేదని గ్రామస్తులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చుట్టూ తిరిగిన ఫలితం మాత్రం శూన్యం. వివరాలోకెళ్ళితే... అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయతీ, దొరగూడ గ్రామంలో ఈ దుర్భార పరిస్థితి గిరి పుత్రులకు నెలకొంది. పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ గ్రామంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు తెలిపిన ఆక్రందనను ఆయన పాత్రికేయులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. దొరగూడ గ్రామంలో 20 కుటుంబాలుగా 75 మంది జనాభా కలిగిన గ్రామంలో విద్యుత్ సౌకర్యం లేక చిమ్మ చీకటిలోనూ వారి జీవనం కొనసాగుతుందన్నారు. గ్రామంలో సోలార్ సదుపాయం ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో పనిచేయలేదని, గ్రామస్తులు దివిటీలు పెట్టుకుని చిమ్మ చీకట్లో బిక్కుబిక్కు మంటూ జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. విద్యుత్ సౌకర్యం లేని ఆ గ్రామంలో యువతకు పెళ్లి సంబంధాలకు ముందుకు రావడానికి కష్టంగా మారుతుందన్నారు. గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పనకు అల్లూరి జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో పాఠశాల భవనం, అంగన్వాడి కేంద్రం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎంతవరకైనా పోరాడుతానని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



# గృహాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి



- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహచలం
- సబ్ కలెక్టర్ కల్పశ్రీ

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 17:** ఏజెన్సీలోని పివిటిజిలకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తిచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటీజీ లకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో, ఏడు మండలాలకు సంబంధించిన తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్ప శ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని సచివాలయాల పరిధిలో పివీటీజీ లకు మంజురైన పీఎం జన్మన్ పథకం ద్వారా ఒక్కొక్క మండలంలో అదేవిధంగా సచివాలయ పరిధిలో ఎన్ని గృహాలు మంజూరు అయినవి ఇప్పటివరకు ఎన్ని గృహాలకు పనులు ప్రారంభించింది మండలాల వారీగా, సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. టీవీటీజీలకు మంజూరైన గృహాలకు పొజిషన్ సర్టిఫికెట్ కావాల్సి ఉన్న యెడల పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మంజూరైన గృహాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలకు ఈనెల 30 నాటికి సర్వే పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని అన్ని సచివాలయాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేసే విధంగా అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం పనులు పూర్తి చేసే విధంగా ఒక ప్రొఫార్మ్ తయారుచేసి అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వై రామవరం మండలం. మారేడుమిల్లి మండలాల్లో పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టి అదేవిధంగా ఏడు మండలాలకు సంబంధించిన ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మంజూరైన గృహాలు ఫిబ్రవరి 15 నాటికి అన్ని మండలాల్లో పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. టీవీటీజి గ్రామాలకు సంబంధించిన జన్మన్ పథకం ద్వారా ఏమైనా పెండింగ్లో ఉన్న కరెంటు పనులు అదేవిధంగా త్రాగునీటి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. అన్ని మండలాల్లోని మారుమూల గ్రామాలలో సెల్ఫోన్ టవర్లు మంజూరైనవి ఎక్కడెక్కడ పనులు జరుగుచున్నవి ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నవి తదితర విషయాలు ఆయన ఆరా తీశారు. పీఎం జన్మన్ పథకం గృహాలు సగాలను మంజూరు చేసే విధంగా సంబంధిత అధికారులు సిబ్బంది సంబంధిత అధికారుల అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప్రశ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ పథకం ద్వారా పివిటిజి లకు మంజూరైన గృహాలకు రెవెన్యూ శాఖ పరంగా నిబంధనల ప్రకారం పొజిషన్ సర్టిఫికెట్లు పరిశీలించి మంజూరు చేయాలని ఆమె అన్నారు. ఈ పథకం పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా సంబంధిత తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్లు పి.రామకృష్ణ,సిహెచ్ శ్రీనివాసరావు,కె. సూర్యనారాయణ, కె. సత్యనారాయణ, వేణుగోపాల్, బాలాజీ, ఎంపీడీవోలు శ్రీనివాసరావు దొర, రత్నకుమారి, యాదగిరి ఈశ్వరరావు, విశ్వనాధ్, ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, గాబ్రియేలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, గౌతమి, పి. వెంకటరమణ, సుబ్బారావు, మల్లికార్జున రావు , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే పూర్తి చేయాలి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 17:**జొన్నాడ రెవిన్యూ పరిధిలోగల జొన్నాడ,మూలస్థానం గ్రామాల్లో భూముల రీ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు సమక్షంలో రెవెన్యూ అధికారులు, సర్వేర్లతో వర్క్ షాప్ నిర్వహించి, షెడ్యూల్ ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ 17 లోపు జొన్నాడ రెవెన్యూ భూముల రీ సర్వే పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా ముందుగా జరిగిన సర్వే, జరగాల్సిన సర్వే పైన స్థితిగతులపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను రీ సర్వే లో ఏటువంటి అవకతవకలు జరగకుండా వేగంగా పనులు పూర్తి చేయాలని అన్నారు. సమగ్ర భూ సర్వేలో గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్ లు పూర్తి చేసి ఆన్లైన్లో నమోదులు చేయాలన్నారు. మండల రెవెన్యూ పరిధి 15 గ్రామాల్లో ఈ గ్రామం మినహా మిగిలిన గ్రామాలన్నీ ఇప్పటికే సర్వే పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుంచి కచ్చితమైన ఆదేశాలు అందాయని రైతులు సహకరిం చాలని ఆయన కోరారు. భూముల గుర్తింపు, ఆన్‌లైన్ నమోదుల్లో తప్పులు దొర్లకుండా రైతుల సహకారంతో సమగ్రంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు చివరగా కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుబ్బరాజు, డిప్యూటీ సర్వేయర్ ప్రభాకరరావు, మండల సర్వేయర్ ప్రభావతి, ఆర్ఐ రామాయమ్మ, విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డిగంగమ్మతల్లి జాతర మహోత్సవం.






**కె గంగవరం పెన్ పవర్ జనవరి17:**కె గంగవరం మండలం బాలాంత్రం గ్రామంలో దొడ్డిగంగమ్మతల్లి జాతర మహోత్సవం గురువారం రాత్రి గరగ నృత్యాలు,కోయ డాన్సులు,బ్యాండ్ మేళం,తీన్మార్ డబ్బులతో ఘనంగా నిర్వహించారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు కానుకలు సమర్పించి దర్శించుకున్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ దొడ్డిగంగమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి బుజ్జి,గ్రామ పెద్దలు, యువత,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 17:**బాలిక అదృశ్యమైన కేసు నమోదు సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీతానగరం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,తమ బాలిక శుక్రవారం ఉదయం నుండి కనిపించడం లేదంటూ రఘుదేవపురం గ్రామానికి చెందిన బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాలిక అమ్మమ్మ గ్రామం ఏలూరు జిల్లా పెదవేగి మండలం వేగివాడకు చెందిన అనే వ్యక్తి గ్రే కలర్ షిఫ్ట్ డిజైర్ లో బాలికను తీసుకెళ్లినట్లు అనుమానం ఉందంటూ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. బాలిక హర్షవర్ధన స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థిని

పై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు, బాలిక ఆచూకీ తెలిసినవారు 9440904832 నెంబరు కు సమాచారం అందించాలని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు,

## భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి పూజలు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 17:**పుష్య మాస సంకటహర చతుర్థి సందర్భంగా పెదపళ్ళ శ్రీ బాలగణపతి స్వామి వారి ఆలయంలో శుక్రవారం ప్రాతఃకాలంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెదపూడి సత్యనారాయణాచార్యులు (సత్తిబాబు) ఆవు పాలు, పెరుగు, తేనె, గంధం, విభూది, కుంకుమ, హరిద్ర అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారికి అష్టోత్తర శతనామావళితో గరిక, పుష్పార్చనలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జగ్గంపేట సీఐ

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 17:** గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మపేట గ్రామంలో శుక్రవారం పోలీసు గ్రామసభ నిర్వహించారు. గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ వివిధ రకాల సైబర్ మోసాలు, ఇంటి దొంగతనాల నివారణ, బ్యాగ్ లిఫ్టింగ్ నేరాల గురించి, మోటార్ సైకిల్ దొంగ తనాలు, వివిధ రకాల చీటింగ్ లు, మహిళా రక్షక్ అవేర్నెస్, డ్రగ్స్ వద్దు బ్రో, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులందరూ కూడా ట్రాన్స్ ఫారం దొంగతనాలు పట్ల అప్రమత్తంగా ఉండి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ గ్రామం నుంచి మల్లేపల్లి హైస్కూల్ కి పిల్లలను తీసుకెళ్లే ఆటోల విషయంలో ఎక్కువమంది ఎక్కకుండా



చూడాలని అలాగే సైకిల్ మీద వెళ్లే పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొండా శ్రీనుబాబు, గొల్లవిల్లి అప్పలరాజు, కుంచె త్రినాధరావు, గొల్లవిల్లి అబ్బాయి, కర్రి అప్పారావు, మహిళా పోలీసు శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీముసలమ్మ అమ్మవారి తీర్థం.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 17:**మండలంలోని పినపళ్లలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ స్వరూప ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక పేపరుమిల్లు రోడ్డులో నెలకొల్పిన అమ్మవారి ఆలయం విద్యుతీలకంరణతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. బాణాసంచా పేలుళ్లతో ఆప్రాంతమంతా దద్ధరిల్లిపోయింది. తొలుత గరగ రూపంలో ఉన్న అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించగా మహిళలు పసుపు, కుంకుమ, చీర, రవికలు సమర్పించారు. చర్మ వాయిద్యాల నడుమ మహిళ కళాకారులు చేపట్టిన నృత్యం చేస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేసింది. గ్రామం నలుమూలల నుంచి వచ్చిన మహిళ భక్తులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేదాయలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే గురువారం రాత్రి నిర్వహించిన జాతర మహోత్సవాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ బోణాల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విచిత్ర వేషధారణలు, కోయ నృత్యాలు అలరించాయి. ఈసందర్భంగా శ్రీ కృష్ణ ప్రభాస్ పేపరుమిల్లు అధినేతలు వంక సత్యనారాయణ (అన్నవరం), వైట్ల దుర్గారావు,వల్లూరి వెంకట్రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు తదితరులు ముసలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తాతల కాలం నాటి ఆచారం పాటిస్తున్న "పోలీసు హరిదాసు"





**ధనుర్మాసం నెలరోజులు పోలీసు ఉద్యోగానికి సెలవు పెట్టి మరీ పల్లెబాట**

**ప్రజల మన్ననలు పొందుతున్న హరిదాసు**

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 17:** భద్రాచలం పక్కన నాచారం గ్రామానికి చెందిన బెజవాడ రామకృష్ణ తన తాతల కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. గత 80 ఏళ్ల క్రితం నుంచి ఈయన తాత, తండ్రి ధనుర్మాసం నెలరోజులు హరిదాసుగా గ్రామగ్రామాన రామనామ సంకీర్తనలు ఆలపించేవారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటారు. ప్రజలు వీరికి బియ్యం, కూరగాయలు, పండ్లు అందిస్తుంటారు. అయితే ప్రస్తుతం పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామకృష్ణ తన తాత, తండ్రి తర్వాత ఇప్పుడు వారి ఆచారాలను బాధ్యతగా తీసుకుని కొనసాగిస్తున్నారు. ధనుర్మాసం నెల రోజులు కూడా ఉద్యోగానికి సెలవు పెట్టి మరీ హరిదాసు అవతారంలో రామనామ సంకీర్తనలతో పల్లెబాట పడుతున్నారు. దీనిలో భాగంగా జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామంలో ధనుర్మాసం చివరి రోజు హరిదాసు రామకృష్ణను గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా హరిదాసు రామకృష్ణ మాట్లాడుతూ తమ తాతల కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని ఎప్పటికీ కొనసాగిస్తామన్నారు. ఈవిధంగా ధనుర్మాసం నెలరోజుల పాటు గ్రామాల్లో రామనామ జపం చేయకుంటే గ్రామానికి అరిష్టాలు రావడంతో పాటు తమ కుటుంబంలోను చికాకులు, చిక్కులు ఎదురవుతాయన్నారు. అందుకే ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా ధనుర్మాసం నెలరోజులు ఇక్కడ రామనామ జపం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## క్రీడలను ప్రోత్సహించండి.. క్రీడాకారులను ఆదరించండి...

- ఎమ్మెల్యే నల్లమిల్లి...




**అనపర్తి,పెన్ పవర్,జనవరి17:** బావి భారత భవిష్యత్తు కోసం క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులను ఆదరిస్తేనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతిలో భాగంగా సోము యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మణికంఠరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్" నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన టోర్నమెంట్లో విజయం సాధించిన విజేతలకు ఆయన బహుమతులను అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనపర్తి మండలం లక్ష్మీనరసాపురం ఏపీఎస్డబ్ల్యూఆర్జెసి జూనియర్ కాలేజ్ లో సోము యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతిలో భాగంగా "మణికంఠ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్" లో విజేతలకు కు ట్రోఫి, రూ.25,000 వేల నగదు బహుమతి, రన్నర్స్ కు ట్రోఫి రూ.15,000 వేల నగదు బహుమతిని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డిఏ నాయకులు, కార్యకర్తలు, లక్ష్మీనరసాపురం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24 కోట్ల 20 లక్షల ఆర్థిక సహాయం అందజేత



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 17 :**రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 928 మంది జనసైనికులు ప్రాణాలు కోల్పోయారని వారికి 24 కోట్ల 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం జనసేన పార్టీ అందించిందని ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు తమ్ముడు చిరి ముత్యాలరావు ప్రమాదవ సత్తు చనిపోవడంతో తండ్రి అయిన చిరి కృష్ణకు ఐదు లక్షల చెక్కును ఏలూరులో అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి సిరి బాలరాజు అని ఆయన ఎదుగుదలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క వాలంటీర్ని పార్టీ గుర్తింపు ఇస్తుందని అన్నారు. పోలవరం నియోజకవర్గంలో జనసేన సభ్యత్వం తీసుకుని ప్రమాద సత్తు మరణించిన మరో ఇద్దరికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కె గోవిందరావు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై ఎస్ ఓ పి పై సమీక్ష సమావేశం




**అన్నవరం, పెన్ పవర్, జనవరి 17 :** అన్నవరం దేవస్థానం కొండపై ఈవో కార్యాలయంలో ఎస్ఓపి (ప్రామాణిక ఆపరేటింగ్ విధానం) పై ఈవో సుబ్బారావు వివిధ విభాగాల ఏఈఓ లతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. కొండపైన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన దర్శన క్యూ లైన్లు, పారిశుధ్య పనితీరు, నీటి సరఫరా, సైన్ బోర్డులు తదితర వాటిపై క్షుణ్ణంగా చర్చించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ,సహాయ కమిషనర్ రామ్మోహన్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, ఏఈవోలు శ్రీనివాస్, కృష్ణారావు, జగ్గారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## బాలిక అదృశ్యంపై కేసు నమోదు

**సీతానగరం, పెన్ పవర్, జనవరి 17:**బాలిక అదృశ్యమైన కేసు నమోదు సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీతానగరం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,తమ బాలిక కర్రి సాయి సౌజన్య శుక్రవారం ఉదయం నుండి కనిపించడం లేదంటూ రఘుదేవపురం గ్రామానికి చెందిన బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాలిక అమ్మమ్మ గ్రామం ఏలూరు జిల్లా పెదవేగి మండలం వేగివాడకు చెందిన పండాలనేని దుర్గాప్రసాద్ అనే వ్యక్తి గ్రే కలర్ షిఫ్ట్ డిజైర్ లో బాలికను తీసుకెళ్లినట్లు అనుమానం ఉందంటూ బాలిక తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. బాలిక హర్షవర్ధన స్కూల్లో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థిని

దీనిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు, బాలిక ఆచూకీ తెలిసినవారు 9440904832 నెంబరు కు సమాచారం అందించాలని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు,

# మార్చిలో నాగబాబుకు పదవీ యోగం..?

**విజయవాడ, జనవరి 17, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో మంత్రివర్గ విస్తరణ మార్చి నెలలో జరిగే అవకాశముంది. జనసేన పార్టీ నేత కొణిదల నాగబాబును తొలుత ఎమ్మెల్సీగా చేయనున్నారు. అనంతరం ఆయనను చంద్రబాబు తన కేబినెట్ లోకి తీసుకోనున్నారు. ఇది ఫిక్సయినట్లు ఇప్పటికే జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. నాగబాబు మంత్రి వర్గంలో చోటు ఖాయమైంది కాబట్టి ఆయనకు ఇచ్చే పదవిపైనా అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. ఆయనకు టూరిజంతో పాటు సినిమాటోగ్రఫీ వంటి శాఖను అప్పగిస్తారని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే సినిమాటోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించేందుకు పవన్ కల్యాణ్ సుముఖంగా లేరని తెలిసింది. తమ కుటుంబం మొత్తం సినీ ఇండ్రస్ట్రీలో ఉండటంతో ఆయనకు సినీమాటోగ్రఫీ శాఖను అప్పగించకూడదని పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. సినీ పరిశ్రమతో సంబంధం ఉన్న తమ కుటుంబానికి అదే శాఖ తీసుకుంటే వచ్చే ప్రశంసలకన్నా విమర్శలే ఎక్కువ వస్తాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. దీంతో పాటు ఇప్పటికే టూరిజం, సినిమాటోగ్రఫీశాఖ మంత్రిగా తన పార్టీకే చెందిన కందుల దుర్గేష్ ఉన్నందున ఆయనను తప్పించి నాగబాబుకు అప్పగించాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం కూడా పవన్ వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ రెండు కీలకమైన, సున్నితమైన శాఖలు కావడంతో వాటిని డీల్ చేయడంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా అది తమ కుటుంబంపైన కూడా ప్రభావం చూపే అవకాశముంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది అందుకే మరో కీలకమైన శాఖను అప్పగించాలని పవన్ కల్యాణ్ చంద్రబాబును కోరనున్నారని తెలిసింది. ఇందుకోసం పవన్ కల్యాణ్ ముఖ్యనేతలతో కూడా ఇప్పటకే మంతనాలు జరిపినట్లు సమాచారం. తొలిసారి మంత్రి పదవి దక్కనుండటంతో కీలకమైన శాఖ కాకుండా నాగబాబుకు నామమాత్రపు శాఖను కట్టబెట్టాలని, కొద్దిగా శాఖపై పట్టుసంపాదించుకున్న తర్వాత ముఖ్యమైన శాఖలను కేటాయించాలని కోరితే బాగుంటుందని కూడా కొందరు సూచించినట్లు తెలిసింది. దీతో ఆయనకు ఏ శాఖ ఇవ్వాలన్న దానిపై ఇప్పటి వరకూ ఒక నిర్ణయానికి రాలేదు. అదే సమయంలో ఒకటి, రెండు శాఖలను నాగబాబుకు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపై కూడా పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారని తెలిసింది. అందులో యువజన సర్వీసుల శాఖ ఒకటిగా ఉందని తెలిసింది. ఆ శాఖను ఇప్పటికే కడప జిల్లాకు చెందిన రామ్ ప్రసాద్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఆయనకు రవాణా శాఖతో పాటు యువజనసర్వీసుల శాఖ కూడా ఉండటంతో నాగబాబుకు యువజన సర్వీసుల శాఖతో పాటుగా మత్స్యకారుల సంక్షేమ శాఖను అప్పగించాలన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని చెబుతున్నారు. ఈ రెండు శాఖల కారణంగా యువతతో పాటు కోస్తా తీరంలో ఉన్న మత్స్యకారులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించగలిగితే జనసేన కూడా తీర ప్రాంతంలో పట్టుపెంచుకునేందుకు వీలుంటుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. మొత్తం మీద నాగాబాబుకు మార్చి నెల చివరి వారంలో మంత్రి పదవి దక్కే అవకాశాలున్నాయి



# తెలంగాణకు అతిమర్యాద,,,

**రాజమండ్రి, జనవరి 17, పెన్ పవర్:**గోదావరి జిల్లాలు అంటే మర్యాదలకు పెట్టింది పేరు. అందులోనూ సంక్రాంతి అల్లుడికి వారు చేసే మర్యాదల గురించి తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా చెప్పుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంప్రదాయం శృతి మించుతున్న ఆనవాళ్లు క్లియర్ గా కనిపిస్తున్నాయి. అంతేకాదు ఈ " అతి " మర్యాదల ట్రెండ్ తెలంగాణకు సైతం పాకుతున్నాయి తెలంగాణ అమ్మాయిని చేసుకున్న కాకినాడ అబ్బాయి పండక్కి హైదరాబాద్ వచ్చాడని అత్తింటి వారు 130 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన వైనం సోషల్ మీడియాలో వైరల్ అయింది. సాధారణంగా ఇలాంటి సంఘటనలు గోదావరి జిల్లాల్లో చూస్తాం. కానీ ఇప్పుడు ఆ ట్రెండ్ తెలంగాణ కూడా పాకింది. సంగారెడ్డి లోనూ ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. రానున్న రోజుల్లో ఇది మరింత గా పెరిగే ఛాన్స్ లేకపోలేదు యానాం కు చెందిన ఒక వ్యాపారి తన అల్లుడికి 465 రకాల వంటకాలతో భోజనాలు వడ్డించిన సంఘటన కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అన్ని టీవీ ఛానళ్లు, పేపర్లు దీని గురించి రాశాయి. దీన్ని చూసి ఆ కోవలో మరి కొంతమంది రెడీ అవుతున్నారు. అల్లుడికి ఇలాంటి మర్యాదలు చేయడం తప్పా అంటే కొంచెం లోతుగా మాట్లాడుకుంటే కొన్ని విషయాలు తెలిసే ఛాన్స్ ఉంది. నిజానికి ఈ ట్రెండ్ ఒక అయిదారేళ్ళ క్రితం మొదలైంది. సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానెళ్లు ఊపు అందుకుంటున్న టైంలో యానాం, ధవళేశ్వరం ప్రాంతాల్లో కొత్తఅల్లుడి కి జరిగిన మర్యాదలపై ఎక్కువ ప్రచారం జరిగింది. అక్కడి నుంచి మొదలై ప్రతి ఏడూ ఇది ఒక ట్రెండ్ లా మారింది. ఒకళ్ళని చూసి మరొకళ్ళు వందల వెరైటీలతో అల్లుడికి భోజనాలు వడ్డించడం, ఊరేగింపులు జరిపించడం ఆనవాయితీ అయిపోయింది. దీనివల్ల మార్కెట్లోకి డబ్బు పంపిణీ జరుగడం అనేది ఒక పాజిటివ్ అంశం కావచ్చు. పిండివంటల రూపంలో, స్వీట్ షాపులకు, మేళ తాళాలకు డబ్బు డైరెక్ట్ గా పంపిణీ అవ్వడం వాళ్లకు ఉపయోగపడుతోంది. కానీ ఈ మర్యాదలు చేస్తున్న వారి ఆర్థిక స్థితి ఏంటి అనేది కూడా ముఖ్యం. సంపన్న అత్తమామలు చేసే ఈ అతి మర్యాదల ట్రెండ్ ఇప్పుడు ఎగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాలకు కూడా పాకుతోంది. దీనికోసం అప్పులు చేసి మరి అల్లుడి మర్యాదల కోసం, సొసైటీలో ఫాల్స్ ప్రెస్టేజ్ కోసం ఖర్చు పెడుతున్న వాళ్ళు ఎక్కువవుతున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతాం, ఊళ్ళో గొప్పగా చెప్పుకుంటారనే భ్రమలో అప్పుల పాలు అవుతున్న అత్త మామలు లేకపోలేదు. ఇప్పుడు నెమ్మదిగా తెలంగాణకు కూడా ఈ వైఖరి వెళ్ళిపోయింది. రానున్న రోజుల్లో అక్కడ మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని పరిస్థితులు గమనిస్తున్న వాళ్ళు అంటున్నారు. అల్లుడు మంచోడు అయితే సరే.. లేకుంటే అతని గొంతెమ్మ కోరికలకు ఇబ్బందులు పడే మధ్యతరగతి అత్తా మామల కథలు చాలానే విన్నాం. ప్రస్తుతానికి సరదాగే ఉన్న ఈ "అతి " మర్యాదల ట్రెండ్ పై మిడిల్ క్లాస్ సరైన దృష్టి పెట్టకపోతే ఇదొక బ్యాడ్ ట్రెడిషనల్ గా మారిపోయే ప్రమాదం లేకపోలేదు. అల్లుడి తో సరదాగా గడిపామా లేదా, అమ్మాయి అల్లుడు ఎంత సంతోషంగా ఉన్నారు అనే దానిపై పెట్టాల్సిన దృష్టి ఈ "అతి " మర్యాదలపై పెట్టడం అంత సరికాదనే మాటలు కూడా వినిపిస్తున్నాయి ఈమధ్య. కాబట్టి మిడిల్ క్లాస్ "అత్తామామలూ ".. జరభద్రం.

### 8 అడుగుల విస్తరాకులో భోజనం

గోదారోళ్లంటే ఏటకారం తర్వాత గుర్తొచ్చేది ఆతిథ్యం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. అల్లుళ్ళు, కూతుర్లు, కుమారులు, కోడళ్ల ,మనవళ్ళకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. గోదారోళ్లు మామూలోళ్లుకాదు. ప్రత్యేకత వారిసొంతం. ఏకంగా ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివారమంతా భోజనం చేశారు. గోదారోళ్లంటే ఆప్యాయతలు, పలకరింపులు మనకు గుర్తుకొస్తాయి. అంతేకాదు గోదారోళ్లు భోజనం పెట్టి చంపేస్తారని నానుడి ఉంది. మామూలుగానే భారీ స్థాయిలో భోజనాలు పెడతారు. మరి సంక్రాంతి లాంటి పండుగ సమయంలో అయితే, ఇంకా వెనకడుగు వేయరుఅందులో భాగంగానే ఈ సంక్రాంతి పండుగకు కూడా కొత్త అల్లుళ్లకు 400 నుంచి 600 వరకు వెరైటీలతో విందులు ఏర్పాటు చేసి కొన్ని కుటుంబాలు వార్తాల్లోకి ఎక్కారు. మరోవైపు ఒకే భారీ విస్తరాకులో కుటుంబం మొత్తం భోజనం చేసి ప్రత్యేకంగా నిలిచారు. ఎనిమిది అడుగుల ఒకే విస్తరాకులో సకుటుంబ సపరివార సంక్రాంతి పండుగ సందర్భంగా భోజనం చేశారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టింది పేరు. అందులోనూ గోదావరి జిల్లాల్లో మరింత ప్రత్యేకంగా జరుపుకుంటారు. పందెం కోళ్లు ఒకవైపు, గుండాటలు, పేకాటలు వంటి జూద క్రీడలు మరోవైపు జోరుగా జరుగుతుంటాయి. అదంతా ఒక ఎత్తయితే సంక్రాంతికి మర్యాదలు చేయడంలో ఒక్కొక్కరు ఒక్కో ప్రత్యేకత చాటుతారు. అదే విధంగా కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన సియాదుల సోమేశ్వరరావు, సీతారత్నం ఇంట్లో ఎక్కడెక్కడో ఉద్యోగ, వ్యాపారాలలో స్థిరపడి సంక్రాంతి పండగకి ఇంటికి వచ్చిన అల్లుళ్ళు, కూతుర్లు, కుమారులు, కోడళ్లు ,మనవళ్ళకి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఎనిమిది అడుగుల విస్తరాకులో అన్ని రకాల నాన్ వెజ్ వంటకాలతో వినూత్నంగా ఇంట్లోనే వండి భోజనం ఏర్పాటు చేశారు. ముందుగా అల్లుళ్లకు వడ్డించి ఎనిమిది అడుగుల ఏకరీతి విస్తరాకుపై కుటుంబమంతా కలిసి భోజనం చేశారు. అల్లుళ్ళు, కూతుళ్లు, కొడుకులు, కోడళ్ళు, మనవళ్లు ఒకే ఆకుపై ఒకరికొకరు తినిపించుకుంటూ ఆప్యాయతల మధ్య చక్కటి విందు ఆరగించారు. రసాయనాల రంగులతో రెడీమేడ్ ప్లేట్లు వాడుతున్న ఈ కాలంలో అతిపెద్ద విస్తరాకులో వడ్డించి తమ ప్రత్యేకతను చాటారు. సంక్రాంతి అంటే అందరూ కలవడం, సరదాగా గడపడం అని చాటి చెప్పారు.

# సంక్రాంతికి ఆర్టీసీ ఆదాయం 12 కోట్లు

**విజయవాడ, జనవరి 17, పెన్ పవర్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ – ఏపీఎస్ఆర్టీసీ 7,200 ప్రత్యేక బస్సులు నడిపింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు రూ.12 కోట్ల ఆదాయం వచ్చినట్టు ఆర్టీసీ యాజమాన్యం వెల్లడించింది. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులో దాదాపుగా 4లక్షల మంది ప్రయాణించినట్టు తెలిపింది. కనుమతో సంక్రాంతి పండుగ సంబురాలు పూర్తయినప్పటికీ.. చాలా మంది ఇంకా తిరుగు ప్రయాణం చేయలేదు. అందులోనూ వీకెండ్ దగ్గరగా ఉండడంతో సెలవుల్లో కుటుంబంతో గడుపుతున్నారు. ఇక తిరుగుప్రయాణాలు ప్రారంభం కాకపోవడంతో ఈ ఆదాయం మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఏపీఎస్ఆర్టీసీ నడిపిన 7200 బస్సుల్లో 2153 బస్సులు హైదరాబాద్ నుంచే ఉండడం గమనార్హం. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీస్పెషల్ బస్సులు వేసింది. జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులునడపనున్నట్టు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. తిరుగు ప్రయాణం చేసే వారికి అనుకూలంగా 3200 అదనపు బస్సులు నడుపుతున్నట్టు ఆర్టీసీ తెలిపింది. అయితే ఈ స్పెషల్ బస్సుల్లో ఎలాంటి ఎక్స్ ట్రా ఛార్జీలువసూలు చేయమని చెప్పడం చెప్పుకోదగిన విషయం. అంతే కాకుండా పలు బస్సుల్లో ప్రత్యేక ఆఫర్లను సైతం ప్రకటించారు. ఇరువైపులా ప్రయాణానికి ఒకేసారి టిక్కెట్లు బుక్ చేసుకుంటే మొత్తం ఛార్జీలో 10శాతం రాయితీ ఇస్తామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో ప్రధానమైంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినప్పటికీ దీనిపై ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదు. అయితే తాజాగా ఈ పథకంపై ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. మార్చి 8న మహిళా దినోత్సవం నుంచి అమలు చేయాలని యోచిస్తున్నట్టు సమాచారం. దీనిపై త్వరలో జరిగే కేబినెట్ భేటీలో క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలపై చర్చించి.. అమలు తేదీలను ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం తీసుకురాబోయే ఈ కొత్త పథకం ద్వారా రోజుకు దాదాపు 20 లక్షల మందికిపైగా మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని వలన ప్రభుత్వంపై నెలకు రూ. 277 కోట్ల అదనపు భారం పడుతుందని అంటున్నారు. అందుకోసం అటు ప్రయాణికులపై భారం పడకుండా ఉన్న నిధుల్లోనే వీటిని సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. కర్ణాటకలోనూ ఈ తరహా పథకం అమలవుతున్నప్పటికీ నష్టాలు పూడ్చుకునేందుకు బస్సు ఛార్జీలను 15% పెంచుతున్నట్టు ప్రకటించారు. కానీ ఇప్పటికైతే ఏపీలో బస్సు ఛార్జీలు అధికంగా ఉన్నందున ఛార్జీల పెంపు ఉండకపోవచ్చని వాదన వినిపిస్తోంది.

### మార్చి 8 నుంచి ఫ్రీ బస్సు

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కీలకమైన పథకాల అమలు చేయాలని ప్రక్రియను వేగవంతం చేసింది. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది మహిళలకు ఉచిత బస్ ప్రయాణం. కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినప్పటికీ దీనిపై నిర్ణయం తీసుకోలేదు. వివిధ రాష్ట్రాల్లో ఈ పథకం అమలు అవుతున్న తీరుపై అధ్యయనం మాత్రం చేపట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కో హామీని ఆర్థిక వెసులుబాటును బట్టి కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇప్పటికే పింఛన్లు పెంచి ఇస్తున్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు కూడా ఇస్తున్నారు. ఇప్పుడు ఉచిత బస్ పథకాన్ని అమలు చేసే దిశగా చర్యలను వేగవంతం చేశారు. తెలంగాణ, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లో ఈ మహిళలకు ఉచిత బస్ పథకం అమలు అవుతున్న తీరుపై అధ్యయనం చేశారు. మంత్రులు, అధికారులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించారు. అక్కడ పథకం అమలు తీరు ప్రజలను, అధికారులను, మంత్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకాన్ని మార్చి 8న మహిళా దినోత్సవం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అప్పటికి కూడా ప్రక్రియ మొదలు కాకుంటే కొన్ని విషయాలపై క్లారిటీ రాకుంటే ఉగాది నుంచి ప్రారంభించాలని కూడా యోచిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం శుక్రవారం జరిగే కేబినెట్ భేటీలో క్లారిటీ ఇవ్వబోతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతోపాటు మరికొన్ని సంక్షేమ పథకాలపై చర్చించనున్నారు. అమలు తేదీలను ప్రకటించనున్నారు. ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించిన రాష్ట్ర బృందం సమగ్ర నివేదికను రూపొందించారు. అయితే ఉచిత బస్ పథకం అమలు చేస్తే ఏపీఎస్ఆర్టీసీపై భారం పడుతుందని దాన్ని ఎలా భరించాలనే విషయంపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఉచిత ప్రయాణం కారణంగా ఆర్టీసీ భారీగా ఆదాయం కోల్పోవాల్సి ఉంటుంది. దీన్ని ప్రభుత్వమే ంఖూఖీఅకి ఇవ్వాలి. ఇది రాష్ట్ర బడ్జెట్‌పై భారం మోపనున్నాయి. వీటికి తోడు ఎక్కువ మంది మహిళలు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించే ఛాన్స్ ఉన్నందున ఇప్పుడున్న బస్‌లు సరిపోవు. అందుకే అదనంగా బస్‌లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టుగా సిబ్బందిని కూడా నియమించుకోవాలి. ఇలాంటి సమస్యలను ఎలా టాకిల్ చేయాలనే విషయంపై ఏపీ రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు అనిత, సంధ్య, ఆర్థిక కార్యదర్శి రోనాల్డ్ రాస్, రవాణా, రోడ్లు, భవనాల ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులతో కూడిన బృందం కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణలో తిరిగింది. పథకం అమలు కోసం ఆయా రాష్ట్రాల్లో ప్రత్యేక బస్‌లు కొనుగోలు చేశారు. అదనంగా సిబ్బందిని కూడా నియమించారు. పథకం ప్రారంభంలో ఎదుర్కొన్న సమస్యలు గురించి అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు ఏపీ బృందానికి వివరించారు. సవాళ్లు అధిగమించేందుకు చేపట్టిన చర్యలు కూడా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియం కాని అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. కార్పొరేషన్ వద్ద దాదాపు 11,200 బస్సులు ఉంటే అందులో 25 శాతం బస్సులే ప్రీమియం కేటగిరి కిందకు వస్తాయి. ఈ కొత్త పథకం ద్వారా రోజుకు దాదాపు 20 లక్షల మందికిపైగా మహిళలు ఉచిత ప్రయాణాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కర్నూలుకు మహర్దశ

**కర్నూలు, జనవరి 17, పెన్ పవర్:** కర్నూలు జిల్లాకు సంక్రాంతి పండగ వేళ గుడ్ న్యూస్ అందింది. భారీ ప్రాజెక్టు కర్నూలుకు రానుంది. పది వేల కోట్ల రూపాయల వ్యయంతో భారీ ప్రాజెక్టు కర్నూలు జిల్లాలో త్వరలో ప్రారంభం కానుంది. దీంతో అనేక మందికి ఉపాధి అవకాశాలు దొరకనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తుండటం ఒకరకంగా శుభపరిణామమే. ఇప్పటికే టీసీఎస్ కంపెనీ విశాఖలో తమ సంస్థ కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమయింది. గూగుల్ సంస్థ కూడా ఏపీకి వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే రామాయపట్నం వద్ద అతిపెద్ద దైన ఆయిల్ రిఫనరీ కంపెనీ కూడా వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తాజాగా మరో భారీ ప్రాజెక్టు కర్నూలు జిల్లాకు రానుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆసియాలోనే అతి పెద్ద ప్రాజెక్టును రిలయన్స్ సంస్థ కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయనుంది. అతి పెద్ద సౌర ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ లో నెలకొల్పేందుకు రిలయన్స్ ఎస్ యూ సన్ టెక్ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇందుకు కర్నూలు జిల్లాను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటికే రిలయన్స్ సంస్థ ప్రతినిధులు దీనికి సంబంధించిన భూములను పరిశీలన చేసి వెళ్లడంతో త్వరలోనే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చే అవకాశముందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో రెండు స్థలాలను ఎంపిక చేశారు. వీటిలో ఒకటి రిలయన్స్ సంస్థ ఫైనలైజ్ చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. పది వేల కోట్ల రూపాయల పెట్టుబడితో రిలయన్స్ సంస్థ ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. 930 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ తో పాటు 465 మెగా వాట్ల బ్యాటరీ స్టోరేజీ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రారంభించే సమయంలోనే వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు. ఇది ప్రత్యక్షంగా లభించే ఉపాధి మాత్రమే. పరోక్షంగా మరో రెండు వేల మంది ఉపాధి పొందే అవకాశముంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టును ప్రారంభించాల్సి ఉందని, అందుకు సంబంధించిన ఒప్పందంకూడా త్వరలో పూర్తి చేసుకుంటామని అధికారిక వర్గాలు తెలిపాయి. బీఓటీ విధానంలోఈ సోలార్ విద్యుత్తు ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు నుంచి లభించే విద్యుత్తును వివిధ విద్యుత్తు సంస్థలకు పంపిణీ చేయనున్నారు. సో.. ఇది నిజంగా వరమే కదా? కర్నూలు వాసులూ.. ఆల్ ది బెస్ట్.

# గాజువాకలో... టూ లెట్ బోర్డ్సు...

**విశాఖపట్టణం, జనవరి 17, పెన్ పవర్:** గాజువాక.. ఎంతో పేరున్న ప్రాంతం. నిత్యం కళకళలాడేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. గాజువాకలోని చాలా ప్రాంతాలు ఖాళీ అయ్యాయి. అందుకు కారణం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలు. ఈ ప్రభావం వేలాది కుటుంబాలపై పడింది. ఫలితంగా గాజువాకలో ఎక్కడ చూసినా టూలెట్ బోర్డులే దర్శనమిస్తున్నాయి. విశాఖ జిల్లాలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాకముందు.. గాజువాక చిన్న గ్రామంగా ఉండేది. ఉక్కు పరిశ్రమ నిర్మాణం తర్వాత క్రమక్రమంగా అభివృద్ధి చెందుతూ.. పట్టణంగా మారింది. షీలానగర్ నుంచి అంగనపూడి వరకు చాలా వేగంగా విస్తరించింది. ఇక్కడ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది, కార్మికులు నివసిస్తున్నారు. దీంతో గృహవినియోగాలు పెరిగాయి. డిమాండ్‌కు తగ్గట్టు గాజువాకలో ఇళ్లు నిర్మించారు. ఎంతోమంది ఇళ్లను అద్దెకు ఇచ్చి.. వచ్చిన ఆదాయం ద్వారా జీవించేవారు. కానీ.. ఇటీవల పరిస్థితి మారిపోయింది. నిత్యం కళకళలాడే గాజువాక.. నేడు బోసిపోయింది. గతంలో ఎక్కువ డబ్బులు ఇచ్చినా ఇల్లు దొరికేది కాదు. కానీ ఇప్పుడు ఎక్కడ చూసినా టూలెట్ బోర్డులే కనిపిస్తున్నాయి. గతంలో సింగిల్ బెడ్రూం ఇళ్లు అద్దె రూ.7 వేలు ఉండేది. ప్రస్తుతం రూ.5 వేలకు కూడా అడిగేవారు లేరు. గత 3 నెలలుగా గాజువాకలో ఎక్కడ చూసినా ఖాళీ ఇళ్లే దర్శనమిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ కార్మికులకు సరిగా జీతాలు ఇవ్వకపోవడం, కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడంతో.. చాలామంది తమతమ సొంత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. మరికొంత మంది ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు వెళ్తున్నారు. దీంతో గాజువాక క్రమంగా ఖాళీ అవుతోంది. వుడా కాలనీ, సమతానగర్, శ్రీనగర్, రిక్షా కాలనీ, ఆఫీసర్ కాలనీ, రామచంద్రానగర్, షీలానగర్ ప్రాంతాలు బోసిపోయాయి. చాలామంది వ్యాపారులు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు గాజువాకలో ఇళ్లు నిర్మించుకున్నారు. రిటైర్ అయ్యాక వచ్చే అద్దెలతో బతకొచ్చని ఆశించారు. ఇప్పుడు ఈ పరిస్థితి రావడంతో.. ఏం చేయాలని పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. స్టీల్ ప్లాంట్‌పై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది వరకు జీవించేవారు. కానీ దాన్ని నిర్వీర్యం చేస్తుండటంతో.. ఎంతోమంది వేరే ఉపాధి అవకాశాలు ఉన్నచోటకు వెళున్నారుగాజువాకలో మార్కెట్ చాలా ఫేమస్. ఏ వస్తువు కావాలన్నా అక్కడ లభిస్తుంది. కానీ ఇటీవల అక్కడ సరిగా వ్యాపారం సాగడం లేదు. స్టీల్ ప్లాంట్‌లో పనిచేసే వారికి సరిగా జీతాలు రాక ఆశించిన స్థాయిలో కొనుగోళ్లు జరగలేదు. క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతికి కూడా వ్యాపారం సరిగా లేదని చెబుతున్నారు. మంచి మంచి ఆఫర్లు ప్రకటించినా.. అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. గాజువాక మొత్తం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మళ్లీ మంచు ఫ్యామిలీలో గొడవలు

**తిరుపతి, జనవరి 17, పెన్ పవర్:** మంచు ఫ్యామిలీ వివాదం మరోసారి పోలీస్ స్టేషన్ కు చేరింది. నిన్న మోహన్ బాబు వర్సిటీ వద్ద ఘటనపై పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. తనపై, తన సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంచు ఫ్యామిలీలో విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. నిన్న తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద హైడ్రామా చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. యూనివర్సిటీలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన మంచు మనోజ్ ను పోలీసులు అడ్డుకున్నారు. తన తాత, నానమ్మల సమాధులకు దండం పెట్టుకునేందుకు యూనివర్సిటీలోకి వెళ్లేందుకు మనోజ్ ప్రయత్నించారు. అయితే కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో లోపలకు అనుమతించలేమని పోలీసులు మనోజ్ ను అడ్డుకున్నారు. అనంతరం ఆయనను లోపలకు పంపించారు. ఈ సమయంలో మోహన్ బాబు, మనోజ్ బౌన్సర్ల మధ్య ఘర్షణ జరిగింది చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు మంచు మనోజ్ వెళ్లారు. నిన్న జరిగిన పరిణామాలపై డీఎస్పీతో మనోజ్ చర్చించారు. కోర్టు ఇంజంక్షన్ ఆర్డర్లు తనకు అందకపోవడం మాట్లాడారు. మనోజ్ తో పాటు ఆయన భార్య మౌనిక, లీగల్ టీమ్ ఉన్నారు. మంచు మనోజ్, మౌనిక దంపతులు చంద్రగిరి పోలీసుస్టేషన్ లో మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగిన ఘటనపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనపై, తన భార్య మౌనిక, అనుచరులపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటిలోకి తనను అనుమతించకపోవడంపై పోలీసులను ప్రశ్నించారు. శాంతి భద్రతల కారణంగా తిరుపతి వదిలి వెళ్లాలని మంచు మనోజ్‌కు పోలీసులు సూచించారు. ఫిర్యాదు చేసిన అనంతరం మనోజ్ దంపతులు మల్లయ్యగారిపల్లెకు వెళ్లిపోయారు. పోలీస్ స్టేషన్ ఫిర్యాదు అనంతరం మంచు మనోజ్ మీడియాతో మాట్లాడుతూ...పండుగకు ఇంటికి వస్తే గేట్లు వేశారని, తన వాళ్లపై దాడి చేశారని ఆవేదన చెందారు. నిన్న మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద తన అనుచరులు పళణి, వినాయకపై ఎంబీయూ సిబ్బంది హేమాద్రి నాయుడు, కిరణ్ దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. తన కుటుంబంలో జరుగుతున్న ఘటనలు బాధాకరం అన్నారు. పండుగకు ఇంటికి వస్తే గేట్లు మూసివేశారని, తాత, నానమ్మల సమాధులకు నివాళులు అర్పించేందుకు వెళ్తే అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వాళ్లపై దాడి చేయడమే కాకుండా, గేట్లు దూకి వెళ్లినట్లు తనపై ఫిర్యాదు చేశారని ఆవేదన చెందారు. ఎనిమిదేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నా, తనపై అభిమానులు ప్రేమ చూపిస్తున్నారని మనోజ్ అన్నారు. తనతో సమస్య ఉంటే మాట్లాడాలని, తాను ఎక్కడికి పారిపోలేదన్నారు. తన వాళ్ల వాహనాల్లో చక్కెర పోయడం, కట్టిన బ్యానర్లు తొలగించడం ఏంటని మండిపడ్డారు. డబ్బులిచ్చి, కిరాయి మనుషులతో తిరిగే వాడిని కాదన్నారు. పండుగ సమయంలో తన వాళ్లను పిలిపించి మనోజ్ తో ఉండకూడదని బెదిరించారన్నారు. నలుగురు పెద్ద మనుషులను పిలిచి, అన్నదమ్ములతో మాట్లాడితే సరిపోయే చిన్న విషయాన్ని పెద్దది చేస్తున్నారన్నారు. నారావారిపల్లెకు వెళ్లి మంత్రి లోకేశ్ ను కలవడంపై మంచు మనోజ్ స్పందించారు. కేవలం మర్యాదపూర్వకంగా కలవడానికే అని స్పష్టం చేశారు.

# ఆ రెండు జట్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడతాయి: రచిన్ రవీంద్ర జోస్యం




**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి మరో నెల రోజుల సమయం మాత్రమే ఉంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్, టీమిండియా ఫేవరేట్స్ గా బరిలోకి దిగుతున్నాయి. ఆసియా గడ్డపై ఆడుతుండడం ఈ రెండు జట్లకు కలిసి వస్తుంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు సైతం టైటిల్ రేస్ లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు వెళ్లే జట్లేవో జోస్యం చెప్పాడు. ఐసీసీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ కివీస్ ఓపెనర్ ను ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ కు చేరుకునే రెండు జట్లేవో చెప్పాల్సిందిగా అడిగారు. ఈ ప్రశ్నకు రచిన్ మాట్లాడుతూ.. " ఫైనలిస్టులను అంచనా వేయడం ఎప్పుడూ చాలా కష్టం. న్యూజిలాండ్ తో పాటు ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడతాయి. ఆస్ట్రేలియా చాలా పటిష్టమైన జట్టు. అన్ని ఫార్మాట్ లలో వారు ఎంత బలంగా ఉంటారో ఇప్పటికే నిరూపించారు". అని రవీంద్ర చెప్పాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తన దేశానికి తరఫున ఆడదానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చేస్తున్నాని తెలిపాడు. భారత్ వేదికగా 2023లో జరిగిన వన్డే వరల్డ్ కప్ లో రచిన్ రవీంద్ర అద్భుతంగా రాణించాడు.

500కు పైగా పరుగులు చేసి న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. ఓవరాల్ గా 28 వన్డేల్లో 945 పరుగులు చేయడంతో పాటు బౌలింగ్ లో 18 వికెట్లు పడగొట్టాడు. ఆసియాలో స్పిన్ పిచ్ లు విజయంలో కీలక పాత్ర పోషించనుడడంతో రచిన్ రవీంద్రపై కివీస్ భారీ అంచనాలు పెట్టుకుంది. 2017 తర్వాత మరోసారి ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. వన్డే ఫార్మాట్ లో టాప్ 8 జట్లు ఆడే ఈ టోర్నీపై భారీ హైప్ నెలకొంది. తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది.

# ఎంపీని పెళ్లాడబోతున్న టీమిండియా క్రికెటర్ రింకూ సింగ్?

**సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్‌తో రింకూ ఎంగేజ్‌మెంట్ అంటూ పోస్టు**

**అభిమానుల శుభాకాంక్షలు**

**ఇటీవలే మచ్లిషహర్ లోక్ సభ స్థానం నుంచి 25 ఏళ్లకే ఎంపీగా ఎన్నికైన ప్రియా**




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ ఆటగాడు రింకూ సింగ్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్నాడా? ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ పార్లమెంటు సభ్యురాలు (ఎంపీ) ప్రియా సరోజ్‌తో తాజాగా రింకూ ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్టు సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. కాగా, ఎంగేజ్ మెంట్ కు సంబంధించి ఇటు రింకూ సింగ్ నుంచి గానీ, అటు ప్రియా సరోజ్ వైపు నుంచి గానీ ఎలాంటి ప్రకటన రాలేదు.కాగా, ప్రియా సరోజ్ ఇటీవల మచ్లిషహర్ లోక్ సభ స్థానం నుంచి 25 ఏళ్లకే ఎంపీగా ఎన్నికయ్యారు. ఆమె ఢిల్లీ యూనివర్సిటీలో చదివి సుప్రీంకోర్టు న్యాయవాదిగా కూడా పని చేశారు. ఇక రింకూ సింగ్ భారత జట్టు తరఫున టీ20ల్లో కీలక ప్లేయర్ అనే విషయం తెలిసిందే. అలాగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఫ్రాంచైజీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్ ద్వారానే ఈ యంగ్ ప్లేయర్ వెలుగులోకి వచ్చాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కేకేఆర్ రింకూను రూ. 13 కోట్లకు రిటైన్ చేసుకుంది.

# స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీకి గాయం




**మెడ నొప్పితో బాధపడుతున్న కోహ్లీ**

**ఉపశమనం కోసం ఇంజెక్షన్ కూడా తీసుకున్న క్రికెట్ దిగ్గజం**

**ప్రస్తుతం ఫామ్ లేమితో బాధపడుతున్న కోహ్లీ**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులను కలవరపరిచే వార్త. భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ గాయపడ్డాడు. మెడ నొప్పితో ఆయన బాధపడుతున్నాడని... ఉపశమనం కోసం ఇంజెక్షన్ కూడా తీసుకున్నాడని చెబుతున్నారు. ప్రస్తుతం కోహ్లీ విశ్రాంతి తీసుకుంటున్నాడని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కోహ్లీ ఫామ్ లేమితో బాధ పడుతున్నాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల జరిగిన టెస్ట్ సిరీస్ లో ఐదు టెస్టుల్లోనూ కోహ్లీ ఆడాడు. పెర్త్ లో జరిగిన తొలి టెస్టులో సెంచరీ చేయడం మినహా... మిగిలిన అన్ని టెస్టుల్లో విఫలమయ్యాడు.ఈ నేపథ్యంలో, దేశవాళీ క్రికెట్ లో ఆడాలని కోహ్లీకి మాజీలు సూచిస్తున్నారు. దీంతో సొంత జట్టు ఢిల్లీ తరఫున కోహ్లీ ఆడతాడనే వార్తలు వచ్చాయి. అయితే, ఈ విషయంలో కోహ్లీ నుంచి తమకు ఇంకా ఎలాంటి సమాచారం అందలేదని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ ఇటీవల తెలిపారు. దేశవాళీ క్రికెట్ కు ప్రాధాన్యతను ఇచ్చే విషయాన్ని ముంబై క్రికెటర్లను చూసి కోహ్లీ నేర్చుకోవాలని కూడా వ్యాఖ్యానించారు.

# మరో క్రేజీ సీక్వెల్ లో మృణాల్.. గోల్డెన్ ఛాన్స్..

తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలిడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది. తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్ళీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్ తో



**భూమి పెడ్నేకర్ యొక్క ఫ్యాషన్ యొక్క అధునాతనత**

AWE



డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది.

అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట. 2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్ ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు. తన ప్రతి పాత్రలో కొత్తదనాన్ని చూపిస్తూ, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటోంది మృణాల్.

సీక్వెల్ కథను మరింత కామెడీ ట్విస్ట్ లతో మిక్స్ చేయనున్న మేకర్స్ త్వరలోనే కీలక అప్డేట్ ఇవ్వనున్నారు. గత సినిమాను మించి ఈసారి కథలో కొత్త మలుపులు, వినోదం, కుటుంబ అనుబంధాలు పుష్కలంగా ఉంటాయని సమాచారం. చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ చిత్రం 2025 జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మరి ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను అందుకుంటుందో చూడాలి.



**ఖుషీ కపూర్ ప్రతి సందర్భానికి గ్రేస్ తెస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com